ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

మంగళవారము, మార్చి 30, 2010

13 వ శా. స. IV సమావేశము, వాల్యూం -- V నంబరు -- 6

శక సంవత్సరము – 1932, చైత్రం – 9

**TUESDAY, THE 30th MARCH, 2010**

13 L.A. IV SESSION, VOL—V No. - 6

*9 - Chaitra, 1932 - S.E.*

#

*శాసనసభ సచివాలయము*

*పబ్లిక్ గార్డెన్స్*

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**

**PUBLIC GARDENS**

**HYDERABAD**

**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీ పి. రవీందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. బెనడిక్టా స్వామి<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎల్. తిరుమలరావు |

------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

**( 13వ శాసనసభ : )**

**(4వ సమావేశము : 30 వ రోజు)**

**మంగళవారము, మార్చి 30, 2010**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )**

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము
సమాచార చట్టం అమలుపై వార్షిక నివేదికలో దొర్లిన పొరపాటు గురించి
2. సభా కార్యక్రమము
వాయిదా తీర్మానముల అనుమతి నిరాకరణ గురించి
3. ప్రకటన
30.3.2010 వరకు కార్యక్రమ పట్టికల్లో చేర్చబడని నక్షత్రపు గుర్తుగల, నక్షత్రపు గుర్తులేని మరియు స్వల్పవ్యవధి ప్రశ్నల గురించి
4. సభాసమక్షంలో పెట్టిన పత్రం
5. ప్రభుత్వ బిల్లు
2010, ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్టు లేబర్ (రెగ్యులేషన్ మరియు ఎబోలిషన్) (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు (ప్రవేశపెట్టబడినది)
6. సభా కార్యక్రమము
హైదరాబాదు పాతబస్తీలోని శాంతిభద్రతల పరిస్థితి గురించి
7. సభా కార్యక్రమము
సభలో ఇచ్చిన హామీల అమలు గురించి
8. సభా కార్యక్రమము
జీరో అవర్‌లో ప్రస్తావించిన అంశాల పరిష్కారం గురించి
9. జీరో అవర్
10. సభా కార్యక్రమము
హైదరాబాదు పాతబస్తీలోని శాంతిభద్రతల పరిస్థితి గురించి(కొనసాగింపు)
11. జీరో అవర్(కొనవసాగింపు)
12. ప్రభుత్వ బిల్లు
2010, ఆంధ్రప్రదేశ్ విత్త బాధ్యత, బడ్జెటు నిర్వహణ (సవరణ) బిల్లు
13. ప్రభుత్వ బిల్లు
2010, ఆంధ్రప్రదేశ్ విత్త బాధ్యత, బడ్జెటు నిర్వహణ (సవరణ) బిల్లు (ఆమోదించబడినది)
14. సభా కార్యక్రమము
హైదరాబాదు పాతబస్తీలోని శాంతిభద్రతల పరిస్థితి గురించి(కొనసాగింపు)
15. ప్రభుత్వ బిల్లు
2010, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లు
16. సభా కార్యక్రమము
హైదరాబాదు పాతబస్తీలోని శాంతిభద్రతల పరిస్థితి గురించి(కొనసాగింపు)
17. సభా కార్యక్రమము
2010, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లు (కొనసాగింపు)
18. సభా కార్యక్రమము
కృష్ణాజలాల పంపిణీపై ప్రభుత్వ ప్రకటన గురించి

19. సభా కార్యక్రమము

2010, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లు (కొనసాగింపు)

20. ప్రభుత్వ బిల్లులు (కొనసాగింపు)

i) 2010, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లు (ఆమోదించబడినది)

ii) 2010, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ (నెం.2 ) బిల్లు (ఆమోదించబడినది)

&&&&&&&&

*(The House met at 9.00 a.m. with the Hon'ble Speaker in the Chair)*

## సభా కార్యక్రమం

## సమాచార చట్టం అమలుపై వార్షిక నివేదికలో దొర్లిన పొరపాటుగురించి

SRI RAVULA CHANDRASEKHARA REDDY (WANAPARTHY) : How many books are printed with wrong photos Sir? అసెంబ్లీకి ఇట్లాంటి తప్పు ఫోటో వేసిన పుస్తకాలు ఇవ్వడం బాగా లేదు (పుస్తకం చూపిస్తూ). గవర్నర్ గారి ఫోటో లేకుండా ప్రింట్ వేశారు, ఇదేమి అన్యాయం సార్ ?

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానముల అనుమతి నిరాకరణ గురించి

MR.SPEAKER: Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi Garu and others regarding harassment of innocent Muslim youth by police in Hyderabad Old City is disallowed.

Adjournment Motion given notice of by Sri G.Mallesh Garu and others regarding the need to withdraw cases against the students and payment of compensation to the families of deceased in separate Telangana agitation is disallowed.

Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy Garu regarding the tensions, riots and destruction of properties in the old city of Hyderabad is disallowed.

Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy Garu regarding the need to prevent the unauthorized constructions in Karnataka and Maharashtra States on the upper streams of rivers adversely affecting to assured water of Andhra Pradesh is disallowed.

Today is the last working day of the Budget Session. I request the Members to co-operate so that we can complete the Business listed. I have an announcement to make.

## ప్రకటన

## 30.03.2010 వరకు కార్యక్రమ పట్టికల్లో చేర్చబడని నక్షత్రపు గుర్తు గల, నక్షత్రపు గుర్తు లేని మరియు స్వల్ప వ్యవధి ప్రశ్నల గురించి

I am to announce to the House that as per the proviso to Rule 41 and also sub rule (7) of Rule 51 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, answers to **113** Starred Questions, **23** Un-starred Questions and **36** Short Notice Questions, which were not included in the lists till 30.03.2010 are placed on the Table of the House. They shall form part of the proceedings of the House.

I am also to announce to the House that in respect of the Starred, Un-starred and Short Notice Questions and Notice under Rule 74 and 344, which were admitted and

communicated to the Departments for which answers have not been received, the Ministers concerned are directed to furnish replies directly to the Members.

All the Papers included in the agenda are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రాలు

1. "A copy of the Report of the Comptroller and Auditor General of India (Commercial) for the year ended 31st March, 2009 as required under Section 19(A) of Comptroller and Auditor General (DPC) Act, 1971 and Clause (2) of Article 151 of Constitution of India.
2. "A copy of the Report of the Comptroller and Auditor General of India (Civil) for the year ended 31st March, 2009 as required under Clause (2) of Article 151 of Constitution of India.
3. "A copy in each of the Report of the Comptroller and Auditor General of India (Local Bodies) for the year ended 31st March, 2007 and 31st March, 2008, as required under Clause (2) of Article 151 of Constitution of India.
4. "A copy of the Report of the Comptroller and Auditor General of India (Finance & Appropriation Accounts) for the year ended 31st March, 2009 as required under Clause (2) of Article 151 of Constitution of India.
5. "A copy of the Statement of Fiscal Policy for the financial year 2009-10, as required under Section 5 of the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management Act, 2005.
6. "A copy of the Thirty Second Annual Report of the Andhra Pradesh Meat Development Corporation Limited for the year 2008-2009, as required under Section 619-A of the Companies Act, 1956.

## ప్రభుత్వ బిల్లు

## **2010,** ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్ట్ లేబర్ (రెగ్యులేషన్ మరియు ఎబాలిషన్) (ఆంధ్రప్రదేశ్ సవరణ)బిల్లు

(ప్రవేశ పెట్టబడినది)

SRI R.VENKAT REDDY, (MINISTER FOR COOPERATION): Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Contract Labour (Regulation and Abolition) (Andhra Pradesh Amendment) Bill, 2010."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Contract Labour (Regulation and Abolition) (Andhra Pradesh Amendment) Bill, 2010."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

## సభా కార్యక్రమం

## హైదరాబాద్ పాతబస్తీలోని శాంతి భద్రతల పరిస్థితి గురించి

SRI AKBARUDDIN OWAISI (CHANDRAYANAGUTTA): Sir, violence is taking place in the entire Old City of Hyderabad. Today also there are Intermediate examinations, and from tomorrow onwards, Graduation examinations are starting. Sir, the law and order situation has still not come under control and is spreading to new areas. Some incidents have taken place today morning also, and the situation there is tense.

MR.SPEAKER: I think you can have a meeting with the Minister for Home. Minister for Home, you convene a meeting about the present situation and explain to them and also take their suggestions.

SMT.P.SABITHA (MINISTER FOR HOME) : Yes Sir.

MR.SPEAKER: Yes, now we will go on to the Zero Hour.

శ్రీ జి.కిషన్ రెడ్డి (అంబర్‌పేట) ః ఓల్డు సిటీలోని విద్యార్థులకు వేరే చోట పరీక్షలు జరుగుతున్నా వాళ్లు రాయలేక పోతున్నారు.

SRI AKBARUDDIN OWAISI: Sir, the Class-X examinations have been postponed in the riot-prone areas. The same criteria should be applied for the Intermediate and Graduation examinations. The concerned Ministers can react in this regard.

MR.SPEAKER: I will ask the Minister for Education also to discuss. But let us not discuss here.

ఉ.9.10

శ్రీ జి. కిషన్‌రెడ్డిః (మైకు లేకుండా) మంత్రి గారిని చెప్పమనండి సార్. ప్రజలకు తెలియాలి, భయపడుతున్నారు. మెసేజ్ ఇవ్వాలి.

MR.SPEAKER: You want to give a message. Yes, Minister for School Education.

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు(మాధ్యమిక విద్యాశాఖ మంత్రి) ః అధ్యక్షా, ఈ ఓల్డ్ సిటీలో ఎఫెక్ట్ అయిన ప్రాంతాల్లో ఎగ్జామ్స్‌ను పోస్ట్‌పోన్ చేశాము. అయితే, అక్కడ నివాసముండి వేరేచోట ఎగ్జామ్స్ రాసే అభ్యర్థులకు కూడా ఆ సౌకర్యం లభిస్తుంది, వాళ్లు కూడా ఆల్టర్నేటివ్ ఎగ్జామ్ రాసుకోవచ్చు. ఎఫెక్టెటెడ్ ప్యూపుల్స్ అందరూ రాసుకోవచ్చు.

SRI. AKBARUDDIN OWAISI: Sir, this is for X class students. Examinations to degree college students are also commencing from tomorrow. Sir, from the Government side, the same answer should be given. Whatever examinations are scheduled to be held from tomorrow, the same decision should be made applicable.

శ్రీ కె. రోశయ్య (ముఖ్యమంత్రి) ః సార్, ఇప్పుడూ.. 10 గంటలకు నేను కొంతమందితో మాట్లాడుతున్నాను. అపోజిషన్ పార్టీలకు మీకు అంగీకారమైతే, 11 గంటలకు మిమ్మల్నందర్నీ కూడా పిలిచి, మాట్లాడి not only about the examinations, situation control చేయడానికి కూడా మీ అందరి సహకారం కావాలి. అదే సమయంలో స్పష్టంగా మనవిచేస్తున్నాను అధ్యక్షా. ఎట్లాంటివారైనా, ఎవరైనా, ఏ రకమైనటువంటి విచ్ఛిన్నకరమైనటువంటి ఆలోచనలు చేసినా వాటిని iron hand తో put down చేయాలి. దానికి కూడా మీ సహకారం కావాలి. At 11.00 a.m., I will call for a meeting with all the representatives of the various political parties in this House. Please, make it convenient to come and see me and discuss.

MR.SPEAKER: Now, Zero Hour. M. Kishan Reddy garu..

## సభా కార్యక్రమం
## సభలో ఇచ్చిన హామీల అమలు గురించి

శ్రీ మంచిరెడ్డి కిషన్‌రెడ్డి (ఇబ్రహీంపట్నం) ః అధ్యక్షా, ఈ రోజు మనం ఇక్కడ అసెంబ్లీలో ఇచ్చిన మాటను కూడా నెరవేర్చలేని పరిస్థితుల్లో, గతంలో నేను రెండు, మూడు క్వశ్చన్స్ వేయడం జరిగింది. మంత్రులుగా వున్నటువంటి వాళ్లందరూ కూడా ఆ సబ్జెక్టు మీద సమాధానం చెప్పడం జరిగింది. దానికి కమిట్‌మెంట్ కూడా ఇవ్వడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ః దానికి కిషన్‌రెడ్డి గారూ... you have got an Assurance Committee.

SRI.MANCHIREDDY KISHAN REDDY: But, they have not given so far. అస్యూరెన్స్ కమిటీకి పోవాలంటే, it will take time Sir. అక్కడ మనుషులు...

MR.SPEAKER: No, you cannot discuss that. జీరో అవర్‌లో స్పెసిఫిక్ ఇష్యూపైన మీరేదన్నా వుంటే మాట్లాడండి.

## సభా కార్యక్రమం
## జీరో అవర్‌లో ప్రస్తావించిన అంశాల పరిష్కారం గురించి

శ్రీ మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ః లేదు సార్. జీరో అవర్‌లో అవకాశం వచ్చినప్పుడు రెండు, మూడు విషయాలను నేను మాట్లాడాను సార్, కానీ దానికి ఆన్సర్స్ ద్వారా కూడా పరిష్కారం చేయలేదు. What is the use of taking up Zero Hour Sir? చెప్పండి సార్.

MR.SPEAKER: Answers will come to you. I have given a direction some days back to the Government.

SRI.MANCHIREDDY KISHAN REDDY: Sir, they are not taking any care. ఎక్కడా కూడా మీటింగ్ పెట్టలేదు. లోకల్ ఆఫీసర్స్‌ను కూడా పిలిచి మాట్లాడలేదు. How they can do better things Sir?

MR. SPEAKER: If you are interested to avail yourself of the opportunity, please avail it. Otherwise, I will go to the next Member.

SRI.MANCHIREDDY KISHAN REDDY: I don't mind Sir. కానీ, ఒక్కటే రిక్వెస్టు సార్. నేను అడిగిన క్వశ్చన్స్ గాని, ఇంతకుముందున్న కమిట్‌మెంట్స్ గాని they were not fulfilled. కాబట్టి, అవి కంప్లీట్ చేస్తారా, లేదా అని అడుగుతున్నాను.

## జీరో అవర్

మిస్టర్ స్పీకర్ : శ్రీ సి.హెచ్. విజయ రమణారావు గారూ... శ్రీ టి. ప్రకాశ్ గౌడ్ గారూ..They are not there. I don't know, they have given a list.. Yes, Janardhan garu.. Sorry, Gampa Govardhan garu...

శ్రీ గంపా గోవర్ధన్(కామారెడ్డి) : అధ్యక్షా, ప్రతిసారీ గంపా గోవర్ధన్ బదులు, జనార్ధన్ అని పిలుస్తున్నారు. దయచేసి, గోవర్ధన్ అని పిలవండి సార్.

MR.SPEAKER: O.K. I am sorry..

శ్రీ గంపా గోవర్ధన్: అధ్యక్షా, కామారెడ్డి మున్సిపాలిటిలో గతంలో మంచినీటి సరఫరాకి సంబంధించి పెద్ద చెరువు అనే ఒక ట్యాంకుండేది, దాన్నుంచి మంచినీరు సప్లై అయ్యేది. ఒక మూడు ఫిల్టర్ బెడ్స్ వేశారు. అక్కడ 15 బోర్‌వెల్స్ వేసి సప్లై వుండేది. కానీ, గత మూడు మాసాల క్రితం చెరువు మొత్తం కూడా ఈసారి వర్షాలు లేకపోవడం మూలాన ఎండిపోయింది. ఈ రోజు 30 ట్యాంకర్లతో నీటి సరఫరా జరుగుతోంది. గతంలో ఎండాకాలం వచ్చినప్పుడు జిల్లా కలెక్టరు గారు ప్రత్యేకంగా సమావేశమై ఈ చెరువు నుంచి వచ్చే నీళ్లతోపాటు, అదనంగా 52 ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా జరిపారు. ఇప్పుడు చెరువు ఎండిపోయి మూడు మాసాలయ్యింది. 30 ట్యాంకర్లు మాత్రమే నడుస్తున్నాయి. దయచేసి, ఇంకొక 30 ట్యాంకర్లు పెంచి, వెంటనే కోటి రూపాయలు నిధులు మంజూరు చేసి ఈ కామారెడ్డి పట్టణంలో వున్న సుమారు 90 వేల జనాభాకు మంచినీటి సరఫరా చేసి, కామారెడ్డి పట్టణ ప్రజల దాహార్తిని తీర్చాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

MR.SPEAKER: Yes, Annapurnamma garu..

శ్రీమతి ఏ.అన్నపూర్ణ(ఆర్మూరు) : అధ్యక్షా, ఇందాక గౌరవ సభ్యులు చెప్పినట్లుగా గతంలో జీరో అవర్‌లో మాట్లాడింది నాది కూడా ఒక క్వశ్చన్ వుండింది. అది ఎర్ర జొన్నల విషయం సార్. దాని గురించి ఆన్సర్ గాని, దాని గురించి సమాచారం గానీ ఏమీ రాలేదు. రైతుల మీద కేసులు కూడా..అంటే వేరేది మాట్లాడుతున్నాను గాని, అది కూడా మెన్షన్ చేస్తున్నాను. కేసులు అట్లాగే వున్నాయి. మంత్రి గారు సమావేశం పెడతాము, పెడతాము అన్నారు గాని సమావేశం పెట్టలేదు. మేమే బలవంతంగా సమావేశం ఏర్పాటు చేసుకున్నాము. చాలా అన్యాయం సార్. దాని గురించి అంతసేపు మాట్లాడినా, ఇంత కూడా రెస్పాన్స్ లేదు. ఒక్కసారి ఎర్రజొన్న రైతుల మీద దయచూపాలని చెప్పి ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

మరి ఈ రోజు ఈ ప్రశ్న హెల్త్ మినిస్టర్‌కు సంబంధించింది. ఆర్మూర్‌లో 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటరుంది. దాన్ని వంద పడకల వైద్య విధాన పరిషత్ ఆరోగ్య కేంద్రంగా మార్చాలని ప్రభుత్వానికి విన్నవిస్తూ నేను మాట్లాడుతున్నాను. అధ్యక్షా, ఆర్మూర్‌లో జనాభా తీసుకుంటే 2,38,579 వుంది. ఆర్మూర్ మున్సిపాలిటీగా మారింది గాని... ఎందుకంటే, ఇక్కడ రెండు నేషనల్ హైవేస్ ఎన్.హెచ్. 7, ఎన్.హెచ్.16 కలుస్తాయి. ఇక్కడున్నటువంటి 33 బెడ్స్ హాస్పిటల్‌ను తీసుకుంటే, 7 పోస్టులు మంజూరై వున్నాయి. ప్రస్తుతం ఇద్దరే డాక్టర్లున్నారు. వారిలో ఒకరు సివిల్ సర్జన్, ఇంకొకరు డెంటల్ డాక్టర్. మిగతావి డిప్యూటీ సివిల్ సర్జన్, స్త్రీ వెద్యాధికారి, వైద్యాధికారులు మూడు పోస్టులుండాలి. ఏ డాక్టర్ కూడా లేరు. ఎవరన్నా వున్నా ఇద్దరు మాత్రమే డాక్టర్లున్నారు. ఎవరన్నా చనిపోతే పోస్ట్‌మార్టం చేద్దామన్నా గాని, డాక్టర్లు అందుబాటులో వుండరు, డాక్టర్లు లేని పరిస్థితి. అయితే సార్, మూడు రోజుల క్రిందట రెండున్నర, మూడు సంవత్సరాల పాప చనిపోతే పోస్ట్‌మార్టం చేయాలంటే డాక్టర్ లేకపోతే నిజామాబాద్, గవర్నమెంట్ హాస్పిటల్‌కు పంపించే పరిస్థితి మాకు కలిగింది. ఇటువంటి పరిస్థితుల్లో, మా దగ్గర రోడ్డు ప్రమాదాలు తీసుకుంటే సంవత్సరానికి 231, నెలకి 20, రోజుకి 0.67 అధ్యక్షా. ఈ హాస్పిటల్‌కి ఈ నియోజకవర్గంలో ఆర్మూర్ మాత్రమే కాకుండా, పక్క నియోజకవర్గమైన బాల్కొండ ప్రజలు కూడా వస్తారు. దీన్ని వైద్యవిధాన పరిషత్ ఆసుపత్రిగా మార్చడం కొరకు గత ఆగస్టులో సర్వే కూడా చేయడం జరిగింది. కానీ, ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. మా పక్క నియోజకవర్గంలోని కామారెడ్డి గాని, బోధన్, బాన్స్‌వాడ, జుక్కల్, మద్నూర్, గాంధార్‌లలో వైద్య విధాన పరిషత్తు ద్వారా ఆరోగ్య కేంద్రాలు ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మరి ఆర్మూర్‌లో ఇంతవరకు ఏర్పాటు చేయకపోవడానికి కారణమేమిటి? అదేవిధంగా, పెద్ద నియోజకవర్గమైన ఆర్మూర్ ప్రాంతం ప్రతిక్షణం కూడా ప్రమాదాలతో కూడుకున్న ప్రాంతం. ఎందుకంటే, నేషనల్ హైవే రెండు రోడ్లున్నాయి కాబట్టి, అక్కడ ట్రామా కేర్ సెంటర్ కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కోరుతున్నాను. కాబట్టి, ప్రభుత్వం కొంచెం ఇమిడియట్‌గా స్పందించి.. ఎందుకంటే ఎర్రజొన్నల విషయం మీద అధ్యక్షా, చాలా బాధ కలుగుతోంది. కనీసం ఈ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌నైనా, ఇమిడియట్‌గా వైద్య విధాన పరిషత్ ఆధీనంలోకి తీసుకునివస్తూ, వంద పడకల ఆసుపత్రిగా మార్చాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కోరుకుంటూ, మంత్రి గారిని స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి (వైద్య, విద్యా శాఖా మంత్రి) ః అధ్యక్షా, సభ్యురాలు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ వి. చందర్‌రావు(కోదాడ) ః అధ్యక్షా, కోదాడ నియోజకవర్గంలో రెండు మంచినీటి సంక్షేమ పథకాలు శాంక్షనయ్యి మూడు సంవత్సరాలయ్యింది. అందులో మాదాల ప్రాజెక్టు పది గ్రామాలకు సంబంధించింది నాలుగున్నర కోట్లతో పూర్తి చేశారు. ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి గారు దాన్ని ప్రారంభించడం జరిగింది. ఒక్క గ్రామంలో కూడా, అక్కడి ప్రజలు మంచినీళ్లు తాగే పరిస్థితి లేదు. కేవలం కాంట్రాక్టర్లు, మధ్య దళారీలు ఆ ప్రాజెక్టును పూర్తిగా దుర్వినియోగం చేశారు. ప్రభుత్వ సొమ్ము పూర్తిగా వృధాగా పోయిన విషయం కూడా లోగడ ఎన్నోసార్లు పేపరుకు వచ్చింది. అక్కడిప్పుడు, ప్రత్యేకంగా సర్పంచులు మూడు రోజుల నుంచి ధర్నా చేస్తున్నారు. కానీ, దాన్ని ఏ అధికారి కూడా పట్టించుకునే పరిస్థితి లేదు.

ఉ.9.20

ఇంకొక ప్రాజెక్టు అధ్యక్షా, సింగవరం చెరువు రూ.14 కోట్లతో 35 గ్రామాలకు మంజూరు చేయడం జరిగింది. కనీసం అక్కడ కూడా ఏదో కాంట్రాక్టరొచ్చి, ప్రత్యేకంగా పైప్‌లైన్స్ వేసి, వెళ్లిపోయారు. ఇంకా కొన్ని గ్రామాలకు పైపులైన్ లేదు. కేవలం కాంట్రాక్టర్ల లబ్దికొరకు మధ్య దళారీల కొరకే ఈ డబ్బంతా దుర్వినియోగమైపోతుందిగాని, అక్కడి ప్రజలకు ఒక్క చుక్క నీరు కూడా త్రాగే పరిస్థితి లేదు. దానికి సంబంధించి ఇంతకుముందు క్వశ్చన్స్ వేశాం, కాని సమాధానం రాలేదు. ముఖ్యంగా ఈ రెండు ప్రాజెక్టులతోబాటు పాలేరు రిజర్వాయర్ నుంచి కోదాడ పట్టణానికి రూ.30 కోట్లతో ఎస్టిమెంట్స్ వేశారు, రూ.10 కోట్లు శాంక్షన్ కూడా అయ్యింది. మరి ఈ విధంగా ప్రభుత్వ సొమ్ము కొన్ని కోట్ల రూపాయలు దుర్వినియోగమవుతుందిగాని, ప్రజలకు మంచి నీళ్లు త్రాగే పరిస్థితి లేదు. దానికి ప్రత్యేకంగా ఒక విజిలెన్స్ కమిటీని వేసి, ఈ ప్రాజెక్టులు ఫెయిల్ కావడానికి కారణమేమిటి, ఇక్కడి ప్రజలకు మంచి నీళ్లు ఎందుకు తాపించలేకపోతున్నారు, అనే విషయాన్ని విచారించాలి. మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా జిల్లా మీటింగ్‌లో ఒక రిప్రజెంటేషన్ ఇచ్చాను. దాని విషయం, తీవ్రమైన సమస్యగా పరిగణించి వెంటనే ఆ మూడు ప్రాజెక్టుల విషయంలో చర్యలు తీసుకోవాలి. ఈ కోదాడ ప్రాజెక్టు విషయంలో కూడా.... అనవసరంగా ఆ ప్రాజెక్టును తీసుకువస్తున్నారు. కోదాడ రిజర్వాయర్, కోదాడ పెద్ద చెరువు ప్రక్కనే ఉన్నది. దాని ద్వారా చేస్తే ఉపయోగముంటుందిగాని, లేకపోతే ఈ రూ.30 కోట్లు కూడా వృధా అయిపోయే పరిస్థితి ఉంది. అంతేకాదు, పాలేరు రిజర్వాయర్ నుంచి మోతే మండలానికి కూడా రూ.14 కోట్లు శాంక్షన్ చేశారు. కాని మూడు సంవత్సరాలయ్యింది, అది నత్తనడకన నడుస్తోంది. దాని పరిస్థితి కూడా అదే అయిపోతుందేమోనని ప్రజలంద రూ ఆందోళన చెందుతున్నారు. వెంటనే ఈ ప్రాజెక్టుల విషయంలో ప్రత్యేక కమిటీని వేసి, వెంటనే వాటి సమస్యలను పరిష్కరించాలని ప్రత్యేకంగా ఒక విజిలెన్స్ కమిటీని వేసి, ఎంక్వైరీ చేసి ప్రభుత్వ సొమ్ముని దుర్వినియోగం చేయకుండా ఉండాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అదేవిధంగా, ముఖ్యమంత్రిగారికి కూడా ఆ విషయం జిల్లా మీటింగ్‌లో కూడా చెప్పాను. దాని గురించి పట్టించుకునే నాధుడు లేదు. వేసవి కాలం వచ్చింది కాబట్టి, వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి.విశ్వరూప్(గ్రామీణ నీటి సరఫరా శాఖా మంత్రి) : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకోవడం జరిగింది. తొందరలోనే తగు చర్యలు తీసుకొని గౌరవ సభ్యులకు తెలియజేస్తాము.

جناب ممتاز احمد خاں (Sri Mumtaz Ahmed Khan, Yakutpura Constituency): جناب اسپیکر صاحب! میں آپ کے ذریعہ بلدیہ منسٹر سے یہ کہنا چاہتا ہوں کہ پرانے شہر میں چارمینار سے فلک نماء تک جو road widening ہو رہی ہے، یہ سڑک کی توسیع 1986ء میں شروع کی گئی تھی، لیکن آج تک بھی وہ مکمل نہیں ہوئی۔ اسی طرح پرانے شہر کے فتح دروازہ و ہمت پورہ سڑک کی توسیع کی بھی 1986 سے تجویز ہے، لیکن آج تک وہ بھی کام شروع نہیں کیا گیا۔ پچھلے دس سال سے پرانے شہر کے مختلف علاقوں میں road widening کے proposals دئے گئے، جن میں سے بہت سارے منظور بھی ہو چکے، لیکن آج تک ان کا کام شروع نہیں کیا گیا، جس کی وجہ سے پرانے شہر میں ٹرافک کا سنگین مسئلہ درپیش ہے۔ اسی طرح نمائش میدان سے سدی عنبر بازار تک Flyover Bridge کا sanction ہو چکا تھا، لیکن اس کے باوجود بھی وہ کام شروع نہیں کیا گیا۔ مجلس اتحادالمسلمین کی جانب سے بیگم بازار میں Flyover Bridge کا proposal دیا جا رہا ہے، لیکن وہ کام بھی ابھی تک منظور نہیں ہوا۔ میری آپ کے ذریعہ متعلقہ منسٹر صاحب سے یہ گزارش ہے کہ پرانے شہر کے جتنے بھی road widening کے کام کئے جانے ہیں، اور جن Flyovers کی تعمیر کی جانی ہے، وہ سب جلد سے جلد شروع کروائے جائیں۔

శ్రీ ఎం. ముఖేష్ గౌడ్ (బలహీన వర్గాల సంక్షేమ శాఖా మంత్రి) : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి తెలియజేసి, సమాధానం పంపిస్తాము.

శ్రీ నిమ్మక సుగ్రీవులు(పాలకొండ) : అధ్యక్షా, నాకు అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలు. మాది శ్రీకాకుళం జిల్లాలోని పాలకొండ నియోజకవర్గం. అక్కడ గత రెండు మూడు సంవత్సరాలుగా ఒరిస్సా రాష్ట్రం నుంచి వచ్చిన ఏనుగులు, నా నియోజకవర్గమైన వీరఘట్టం, అలాగే కురుపాంకి సంబంధించి జియ్యంవలస, సీతంపేట మండలాలకు సంబంధించిన గిరిజన ప్రాంతంలో ఉన్నటువంటి అడవులలో తిష్టవేశాయి. అక్కడున్న గిరిజనులందరూ కూడా పోడు వ్యవసాయాన్ని ఆధారంగా చేసుకొని జీవిస్తున్నారు. మరి వాళ్లందరూ ఈరోజు పోడు వ్యవసాయం చేసుకోలేని పరిస్థితిలో ఉన్నారు. ఎందుకంటే, ఇప్పటికే ఆ ఏనుగులు 11 మందిని చంపేశాయి. అలాగే గిరిజనులు వేసుకునే పంటలైన మామిడి గాని, జీడి తోటలుగాని, వరి, ఈ పంటలన్నింటినీ కూడా నాశనం చేస్తున్నాయి. ఇప్పటివరకు ఈ చనిపోయిన వారికి పూర్తి స్థాయిలో అక్కడ నష్టపరిహారం ఇవ్వలేదు. అలాగే పంటలకు సంబంధించి కూడా పూర్తి స్థాయిలో నష్టపరిహారం ఇవ్వలేదు. మరి ఇప్పటికైనా మన గౌరవ ముఖ్యమంత్రిగారు స్పందించాలి. ఈరోజున గిరిజనులకు ఏదైనా మేలు జరిగిందంటే, అది మన కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జరిగింది. దేనికంటే, గిరిజనులెవరైతే ఈ పోడు వ్యవసాయం చేస్తున్నారో, ఆ గిరిజనులందరికీ కూడా అక్కడ పట్టాలిచ్చి, వ్యవసాయం చేసుకొని బ్రతకడానికి ఒక అవకాశం ఇచ్చారు. ప్రస్తుతం అక్కడ వ్యవసాయం చేసుకోవడానికి పరిస్థితులు అనుకూలంగా లేవు. మరి అక్కడున్న ఏనుగులను జూపార్కుకుగాని, వేరే ఎక్కడికైనా తరలించినట్లయితే, మా గిరిజనులందరు కూడా సుఖంగా బ్రతకడానికి అవకాశం ఉంటుందని తమరి ద్వారా కోరుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి(అటవీ శాఖా మంత్రి) : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తగిన సమాధానాన్ని పంపిస్తాను.

డా.నాగం జనార్ధన్ రెడ్డి(నాగర్ కర్నూలు) : అధ్యక్షా, నేను గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారి దృష్టికి తెచ్చేదేమిటంటే, ఈరోజు పాత బస్తీలో చాలా కాలం తరువాత మళ్లీ కర్ఫ్యూ పరిస్థితులు వచ్చాయంటే, చాలా బాధాకరంగా ఉంది. సాక్షాత్తు ఈ నగర కమీషనరే ఒక పథకం ప్రకారంగా ఈ అల్లర్లు జరుగుతున్నాయని చెప్పని...

SRI DANAM NAGENDER(MINISTER FOR HEALTH): Sir, what nonsense he is talking?

(అంతరాయం)

డా.నాగం జనార్ధన్ రెడ్డి : కమీషనర్ గారే చెప్పే పరిస్థితి ఉందంటే..

MR.SPEAKER: We will leave it there.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు(తుంగతుర్తి) : మంత్రిగారు నాన్‌సెన్స్ అని మాట్లాడవచ్చా సార్?

MR.SPEAKER: Please...

(అంతరాయం)

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు(ఖమ్మం) : ఆయన మాట్లాడేదేమిటండీ ?

డా.నాగం జనార్ధన్ రెడ్డి : అదేవిధంగా, వాళ్లకు సంబంధించిన, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన పార్లమెంట్ సభ్యులు..

MR.SPEAKER: Janardhan Reddy, we have avoided the discussion because it is a sensitive issue. One minute. Please sit down. I request the rest of the Members to please sit down.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు(పాలకుర్తి) : ఒక మంత్రిగా ఉండి ఏం మాట్లాడతారు సార్?

SRI DANAM NAGENDER: How can he name an officer?

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు : ఏం మాట్లాడతారు సార్ మంత్రిగారు? ఒక్కసారి కాదు సార్, ఆయన ఎప్పుడూ ఇట్లాగే మాట్లాడుతున్నారు. హైదరాబాదులో అల్లర్లు జరుగుతా వుంటే సిగ్గులేదూ..

శ్రీ రావుల చంద్రశేఖరరెడ్డి: మంత్రిగారి ల్యాంగ్వేజ్ ఏమిటి సార్!

SRI DANAM NAGENDER: I want to make an appeal Sir.

(INTERRUPTIONS FROM MEMBERS, TDP CONTINUED)

MR.SPEAKER: Please sit down. I will talk to you. Yes, Nagender Garu.

శ్రీ దానం నాగేందర్ : సార్, నేనేదైనా తప్పు మాట్లాడితే, I want to withdraw sir. నా రిక్వెస్ట్ ఒక్కటే సార్. ఉన్నటువంటి సెన్సిటివ్‌నెస్‌ని దృష్టిలో ఉంచుకొని, మీరు నిర్మాణాత్మకమైన సజెషన్స్ ఇచ్చినట్లయితే,

గవర్నమెంట్ రియాక్ట్ కావడానికి సిద్ధంగా ఉంది. At the same time, to maintain the communal harmony. మీరు దయచేసి ఎలా చేయాలనేది చెప్పండి గాని, సిట్యువేషన్‌ని అగ్రవేట్ చేయడానికి ప్రయత్నాలు చేస్తే, అల్టిమేట్లీ కామన్ మ్యాన్, పూర్ ఫెలోస్ దీనివల్ల ఎఫెక్ట్ అయ్యే ప్రమాదం ఉంది. ఇప్పటికే సిట్యువేషన్ కంట్రోల్‌కి రావడం జరిగింది. ముఖ్యమంత్రిగారు నాలుగు సమీక్షా సమావేశాలు నిర్వహించారు, ఈరోజు కూడా ఇప్పుడు పది గంటలకు మరలా సమావేశం ఉంది. మా రిక్వెస్ట్ ఏమిటంటే, మీరు అధికారంలో ఉన్నప్పుడు కూడా.. నిన్న శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ చాలా valuable suggestions ఇచ్చారు.

ఉ. 9.30

మా రిక్వెస్ట్ ఏమిటంటే, ఏ రకంగా మీరు అధికారంలో వున్నప్పుడు కూడా ఇలాంటి సంఘటనలు జరిగాయి. నిన్న ప్రతిపక్షనాయకుడైన శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు మాట్లాడుతూ, చాలా వాల్యుబుల్ సజషన్ ఇచ్చారు. దాన్ని మేము స్వాగతించాం. మీరు అలాగ సజషన్స్ ఇవ్వండి. ఖచ్చితంగా వాటిని మేము స్వాగతిస్తాం. దయచేసి మిమ్మల్ని కూడా రిక్వెస్ట్ చేస్తున్నాం. ఈరోజు ఉదయం 10.00 గంటలకు గౌరవ ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన సమావేశం నిర్వహించబడుతోంది. మీరు కూడా ముఖ్యమంత్రిగారి ఛాంబర్‌కు వచ్చి మీ వాల్యుబుల్ సజషన్స్ ప్రభుత్వానికి ఇవ్వండి. Definitely, we will welcome it. అంతేగానీ, don't try to aggravate the situation. దాన్ని మనం ఇంకా ఎందుకు అనవసరంగా ఆ ఇష్యూని పెద్దగా చేయాలి. That is my request Sir. That's all.

MR.SPEAKER: We will leave it there. See, I have requested the parties who have given Adjournment Motion, not to mention it here because, it is a sensitive issue. Situation aggravate అయ్యే పరిస్థితి ఏ డిస్కషన్ కూడా రాకూడదనే ఉద్దేశంతో, ముఖ్యమంత్రిగారు ఈ ఉదయం 11.00 గంటలకు సమావేశాన్ని ఏర్పాటు చేసి అన్ని పార్టీల నాయకులను సమావేశానికి ఆహ్వానించారు.

(ప్రతిపక్షపార్టీ సభ్యులు, సర్వశ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు, ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, డా.నాగం జనార్ధన్‌రెడ్డి, మోత్కుపల్లి నర్సింహులు, ఎ.రేవంత్‌రెడ్డి, దేవినేని ఉమామహేశ్వరరావు, రావుల చంద్రశేఖర్‌రెడ్డి, గంగుల కమలాకర్, గంప గోవర్ధన్, చింతకుంట విజయ రమణరావు, ఎల్.రమణ, కె.యస్.రత్నం, కె.హరీశ్వర్‌రెడ్డి, పి.మహేందర్‌రెడ్డి, శ్రీమతి ఏలేటి అన్నపూర్ణ తదితరల నుంచి శాంతిభద్రతల సమస్యపై చర్చకు అనుమతించాలంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించారు).

MR.SPEAKER: The Chief Minister has called for an All Party Meeting. ఇప్పుడు మనం సెన్సిటివ్ ఇష్యూస్ పైన మాట్లాడకూడదు.

(శాంతిభద్రతల సమస్యపై తెలుగుదేశం పార్టీ సభ్యుడైన శ్రీ యం.లింగారెడ్డి గారిచే అంతరాయం)

MR.SPEAKER: Linga Reddy Garu, you cannot go on like this. Please sit down. You cannot stall the House every time. Sit down.

(మైక్ లేకుండా గౌరవ సభ్యుడు శ్రీ యం.లింగారెడ్డి తన స్థానంలో నిల్చొని మాట్లాడారు)

MR.SPEAKER: Linga Reddy Garu you are a junior Member here. Please take the good conventions of the House. Don't get into bad arguments. Please sit down.

(INTERRUPTIONS CONTINUED)

I think we will avoid it. See, you can go to the Chief Minister's Chamber and give your valuable suggestions. We cannot aggravate the situation. See, Chandrababu Naidu garu has made an appeal yesterday. There was no problem. We cannot aggravate it. You are a new Member. We will leave it there.

(ప్రతిపక్షపార్టీకి చెందిన సభ్యులు, డా.నాగం జనార్ధన్‌రెడ్డి గారు మాట్లాడుతూ, అంశం చాలా సీరియస్ కాబట్టి శాంతిభద్రతలపై చర్చకు అనుమతించాలని కోరారు)

MR.SPEAKER: You are a senior Member. We will leave it there. జనార్ధన్‌రెడ్డి గారు మాట్లాడండి.

డా. నాగం జనార్ధన్‌రెడ్డి: సార్, ఇప్పుడు బయట, నగరంలో అంత తీవ్రమైన కర్ఫ్యూ పరిస్థితులున్నప్పుడు..........

మిస్టర్ స్పీకర్: అవునండి, అందుకనే ముఖ్యమంత్రిగారు ఆల్ పార్టీస్‌ను మీటింగ్‌కు ఆహ్వానించారు.

డా. నాగం జనార్ధన్‌రెడ్డి: సార్, దీంట్లో ప్రభుత్వం తప్పిదం లేదా? గతంలో ఇలాంటి సందర్భాల్లో హౌస్‌లో చర్చించలేదా? గతంలో శాంతిభద్రతల సమస్య తలెత్తినప్పుడు, మా పార్టీ అధికారంలో వున్నప్పుడు సభలో చర్చించలేదా? హౌస్‌లో మాట్లాడకపోతే ఎట్లా? మేము ప్రభుత్వాన్ని ఒకటే డిమాండ్ చేస్తున్నాం.........

MR.SPEAKER: See, all parties are cooperating. Janardhan Reddy garu, it is not right on your part. If you want to give any suggestion, give it in the Chief Minister's Chamber. The Chief Minister and the Minister for Home are convening a meeting. Now, if you make an appeal for peace, it is fine.

(గౌరవ ముఖ్యమంత్రిగారు తన స్థానంలో నిల్చొని మాట్లాడారు)

డా.కె.రోశయ్య: అధ్యక్షా, జనార్ధన్ రెడ్డి గారు ఒక నిమిషం నేను చెప్పేది వినండి.

సార్, బయట నగరంలో ఉద్రిక్తమైనటువంటి వాతావరణం వుంటే, దాన్ని మనమందరం కలిసి ప్రజాప్రతినిధులుగా, రాజకీయపార్టీల్లో వున్నటువంటి నాయకులుగా దాన్ని చల్లార్చి శాంతియుతమైనటువంటి వాతావరణాన్ని తీసుకురావడానికి ప్రయత్నం చేయాలి.

(మైక్ లేకుండా, తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు,శ్రీ కె.ఎస్.రత్నం గారు మాట్లాడుతూ, దానం నాగేందర్ గారిని మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయండి, సిట్యువేషన్ కంట్రోల్‌కు వస్తుంది అని అన్నారు).

డా. కె.రోశయ్య: నేనేమి మాట్లాడను. I am sorry Sir. వారి ఇష్టం.

MR.SPEAKER: We will leave it here. Janardhan Reddy Garu, please sit down. This zero hour is meant to facilitate the new Members who could not participate in the debates in this session.

(INTERRUPTIONS CONTINUED)

It is not prohibited. I request the Leader of the Opposition to advice the Member. It cannot be done. See, every one is cooperating. You cannot aggravate the situation here. It is not correct.

(సార్ మాకు శాంతిభద్రతల విషయంపై మాట్లాడే హక్కు లేదా? అంటూ డా.నాగం జనార్ధన్ రెడ్డి గారు మైక్ లేకుండా గౌరవ సభాపతితో అన్నారు).

MR.SPEAKER: See, whatever you want to talk, talk to the Chief Minister in camera.

డా.నాగం జనార్ధన్‌రెడ్డి: సార్, ప్రభుత్వానికి ఒక విషయం మనవి చేయదలచుకున్నాం. బయట కాంగ్రెస్ పార్టీకి చెందినటువంటి పార్లమెంట్ సభ్యులు మరియు శాసనసభ్యులు ఆ విధంగా మాట్లాడుతున్నారు. ఒకవైపేమో కర్ఫ్యూలతో పేదవాడు సతమతమౌతున్నాడు. మరోవైపు కత్తిపోట్లకు గురై అమాయకులు చనిపోతున్నారు. ఈరోజున మేము ఒకటే ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఎందుకు ప్రభుత్వం దీన్ని ప్రివెంట్ చేయలేకపోయింది? ప్రివెంట్ చేయలేకపోవడం ప్రభుత్వం అసమర్థత కాదా సార్?

MR.SPEAKER: Please, we will leave it there.

డా.నాగం జనార్ధన్‌రెడ్డి: ఈరోజున ప్రభుత్వం శాంతిభద్రతలపై వివరణను సభకు ఇవ్వాల్సిన అవసరం వుంది. దీని వెనుక కుట్ర వుందని కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులే చెబుతున్నారు. దాన్ని బహిర్గతం చేయాల్సిన అవసరం ప్రభుత్వానికి ఎంతైనా వుంది.

మిస్టర్ స్పీకర్: మీనాక్షినాయుడు గారు మాట్లాడండి. Janardhan Reddy Garu, you tell the same to the Chief Minister in the Meeting. Thank you.

(గౌరవ సభ్యుడు, శ్రీ కె.మీనాక్షినాయుడు గారు మాట్లాడేందుకు తన స్థానంలో నిల్చొన్నాడు)

(ప్రతిపక్షపార్టీకిచెందిన సభ్యుల నుంచి సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్: See, వున్న సిట్యువేషన్‌ని, దయచేసి, don't aggravate. Whatever you have to tell, tell the same in camera. Please, we will leave it here. మీనాక్షినాయుడు గారు మాట్లాడండి. See, one small sentence is enough to aggravate the situation. No, Janardhan Reddy garu, please I request you to cooperate.

(గౌరవ సభ్యుడు, శ్రీ కె.మీనాక్షినాయుడు గారు మాట్లాడేందుకు తన స్థానంలో నిల్చొన్నాడు)

Whatever you want to ask, ask in camera in front of the Chief Minister. He is having a meeting. Now please resume your seat.

డా.నాగం జనార్ధన్‌రెడ్డి: సార్, శాంతిభద్రతల పరిస్థితి రోజురోజుకు క్షీణిస్తోంది. సిట్యువేషన్ aggravate అవుతోంది. ఎందుకు ప్రభుత్వం దీన్ని అరికట్టలేకపోతోంది. కాబట్టి దీని మీద ఒక జుడీషియల్ విచారణకు

ఆదేశించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. అందుకు బాధ్యులెవరెవరు వున్నారో వారిని కఠినంగా శిక్షించాలని మేము మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

మిస్టర్ స్పీకర్: థ్యాంక్యు జనార్ధన్‌రెడ్డి గారు, మినిష్టర్ గారు మాట్లాడతారు. మీరు కూర్చోండి.

శ్రీమతి పి.సబిత : అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

మిస్టర్ స్పీకర్: మీనాక్షినాయుడు గారు,

శ్రీ కె. మీనాక్షినాయుడు(ఆదోని) : సార్,...........

(ప్రతిపక్షపార్టీకిచెందిన సభ్యుల నుంచి సభకు అంతరాయం)

MR.SPEAKER: Even after the Minister says, you want to create a problem. I am sorry. I think, we will adjourn the House and after re-assembling, we will take up the Appropriation Bill. అహ్మద్ బీన్ అబ్దుల్ల బలాల గారు, ఎం.ఐ.ఎం.

جناب احمد بن عبداللہ بلعلہ (Sri Ahmad Bin Abdullah Balala, Malakpet Constituency): جناب اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت کے علم میں یہ بات لانا چاہتا ہوں کہ مرکزی و ریاستی حکومتوں سے جو Pre Matric اور Post Matric Scholarships دئے جا رہے ہیں، دو سال قبل اسکالرشپس دینے کے سلسلہ میں Minorities Finance Corporation نے cheques دینے کے بجائے، جو کوئی بھی اسکالرشپس کے لئے apply کر رہا تھا، اس سے کہا تھا کہ وہ ایک بینک اکاؤنٹ کھلوائے اور اسکالرشپ کے لئے apply کرتے وقت فارم میں وہ اکاؤنٹ نمبر لکھے ۔ کلکٹر صاحب کی جانب سے بھی احکامات جاری کئے گئے تھے کہ Zero Balance پر اکاؤنٹ کھولے جائیں۔ اس کے باوجود کئی Nationalized Banks میں Zero Balance پر اکاؤنٹ نہ کھلنے کی وجہ سے، طلباء دو دو سو، پانچ، پانچ سو روپے دے کر بینک اکاؤنٹ کھلوانے پر مجبور ہوئے ۔ اکاؤنٹ کھولنے کے بعد اسکالرشپس فارم میں اکاؤنٹ نمبر لکھ کر اسکالرشپس کے لئے apply کئے ۔ لیکن آج جب مرکزی حکومت سے ان کے اسکالرشپس sanction ہو کر آچکے ہیں، Online کے ذریعہ اسکالرشپس راست بینک میں جا رہے ہیں، لیکن بینکس پورے اسکالرشپس واپس بھیج دے رہے ہیں، یہ کہہ کر کہ 6-8 مہینے سے زیادہ اکاؤنٹس میں transaction نہیں ہوا۔ اگر اکاؤنٹ میں transaction نہیں ہوتا ہے تو اکاؤنٹ بند ہو جاتا ہے ۔ تو پچھلے سال کئی لوگوں کو اسکالرشپس کافی دیر کے بعد ملے، اور transaction نہ ہونے کی وجہ سے اور اکاؤنٹس بند ہونے کی وجہ سے تمام اسکالرشپس واپس جا رہے ہیں ۔ تو میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہوں گا کہ بی ۔سیز۔ کے اسکالرشپس جو بینک واپس کر رہا ہے، تو تمام لوگوں کو چیک کے ذریعہ یا پھر اسکول انتظامیہ کو انفرادی طور پر چیکس issue کر کے تمام طلباء کو اسکالرشپس دینا، یہ حکومت کی ذمہ داری ہے، کہ جن جن کو اسکالرشپس sanction ہوئے ہیں، تمام کو اسکالرشپس ملے ۔ اگر بینک واپس بھیج رہا ہے، تو Minorities Finance Corporation اس کے individual sets بنا کر اسکالرشپس دینے کا انتظام کرے ۔ چیکس دیر سے آنے کی وجہ سے انتظامیہ کالج نہیں چلا سک رہا ہے ۔ کئی لوگ چیکس نہ ملنے کی وجہ سے کالجس نہیں چلا سک رہے ہیں ۔ تو میں آپ کے ذریعہ حکومت سے کہوں گا کہ اس کا سخت نوٹ لے کر جن جن کے اسکالرشپس sanction ہوئے ہیں، اس کے چیکس جاری کئے جائیں۔ اسی طرح کئی applications pending ہیں، وہ تمام applications منظور کریں ۔ جس کسی نے apply کیا ہے، حکومت نے کہا تھا کہ سب کو saturation basis پر اسکالرشپس جاری کئے جائیں گے، لیکن ایسا نہیں ہو رہا ہے ۔ کئی لوگ پچھلے سال اسکالرشپس کے لئے apply کئے تھے، لیکن ابھی تک وہ اسکالرشپس نہیں ملے ۔ حکومت اس کا نوٹ لے کہ جب اس نے اسکالرشپس دینے کا وعدہ کیا ہے، تو وہ اس بات کو یقینی بنائے کہ سب کو وقت پر اسکالرشپس ملیں، اور تمام کالجوں اور اسکولوں کو چیکس وقت پر دئے جائیں ۔ شکریہ۔

جناب سید محمد احمداللہ (Sri Syed Mohd.Ahmedulla, Hon'b,le Minister, Minorities Welfare): اسپیکر صاحب! معزز ممبر نے جو کچھ کہا میں، میں نے اس کو نوٹ کر لیا ہے ۔ میں اس کا جواب ان کو لکھ کر بھیج دوں گا۔

(INTERRUPTIONS FROM SRI MEENAKSHI NAIDU)

MR.SPEAKER: I will give it to you Meenakshi Naidu Garu. Please resume your seat.

(ప్రతిపక్షపార్టీకిచెందిన సభ్యుల నుంచి సభకు అంతరాయం)

.................................

(ప్రతిపక్షపార్టీకి చెందిన సభ్యులు తమ స్థానాల్లో నిల్చొని శాంతిభద్రతలను కాపాడాలంటూ నినాదాలు చేశారు.)

MR.SPEAKER: Please resume your seats. Next Smt. B.Satyavathi garu, మనం క్వశ్చన్ అవర్‌ను, రూల్స్‌ను ఎగ్జమ్ట్ చేసుకుని, to facilitate Members who could not participate in the debates, zero hour తీసుకుంటే, it is unfortunate that you are doing like this. సభ్యులనందరిని పార్టిసిపేట్ చేసే విధంగా, వాళ్లందరికి అవకాశం కల్పించాలని నేను భావిస్తుంటే, మీరు ఈ విధంగా డిస్టర్బ్ చేయడం భావ్యంగా లేదు.

శ్రీమతి బి.సత్యవతి(ఆముదాలవలస): అధ్యక్షా, 2006వ సంవత్సరానికి................

ఉ.9.40

MR. SPEAKER : Please resume your seats. మనం క్వశ్చన్ అవర్‌ను, రూల్స్‌ను exempt చేసుకొని to facilitate Members who could not participate వాళ్ల కోసమే Zero Hour పెట్టుకుంటే, it is unfortunate that you are doing like this. అందరూ మెంబర్స్, who could not participate వాళ్లకు అవకాశం ఇచ్చే దానికి Zero Hour పెట్టుకుంటే ... .. .. .. .. Yes, Sathyavathi Garu………..

(తెలుగు దేశం పార్టీ సభ్యులు తమ స్థానాల వద్ద నిల్చొని కాపాడండి, కాపాడండి శాంతి భద్రతలను కాపాడండి అంటూ నినాదాలు చేశారు.)

శ్రీ బొడ్డేపల్లి సత్యవతిః అధ్యక్షా, 2006 సంవత్సరం జూలై, ఆగస్టు నెలల్లో కురిసిన అధిక వర్షములకు గాను ప్రభుత్వం పంట నష్టం ఇవ్వడం జరిగింది.

*(తెలుగు దేశం పార్టీ సభ్యులు తమ స్థానాల వద్ద నిల్చొని కాపాడండి, కాపాడండి శాంతి భద్రతలను కాపాడండి అంటూ నినాదాలు చేశారు.)*

MR. SPEAKER: Please resume your seats.

శ్రీ బొడ్డేపల్లి సత్యవతిః అధ్యక్షా, దానిలో భాగంగానే శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలం పెనుబర్తి గ్రామములో పంట నష్టం ఇవ్వడం జరిగింది. దానిలో ఎన్నో అవకతవకలు జరిగాయని చెప్పి ................

(తెలుగు దేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు శాంతి భద్రతల మీద చర్చ పెట్టండి అంటూ స్పీకర్ పోడియం దగ్గరకు వచ్చారు.)

MR. SPEAKER: The House is adjourned for 15 minutes.

(The House then adjourned at 9.41 AM for 15 minutes)

ఉ.10.10

(సభ తిరిగి ఉ. 10.13 గంటలకు ప్రారంభమైనది. గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## సభా కార్యక్రమం
## హైదరాబాద్ పాతబస్తీలోని శాంతి భద్రతల పరిస్థితి గురించి(కొనసాగింపు)

(సభ ప్రారంభం కాగానే పలువురు తెలుగు దేశం పక్షం సభ్యులు లేచి ' కాపాడండి, కాపాడండి, హైద రాబాదును కాపాడండి, కాపాడండి, శాంతి భద్రతలను కాపాడండి అంటూ నినాదాలు ఇస్తూ తమ స్థానాలను విడిచి ముందుకు వచ్చారు.)

మిస్టర్ స్పీకర్ : సత్యవతి గారూ మీరు మాట్లాడటం పూర్తి అయిందా?

(నినాదాలు చేస్తున్న సభ్యుల నుద్దేశించి) It is not correct. You are trying to take the rights of the Legislators. It is not proper. We are giving an opportunity to younger Legislators to participate.

## జీరో అవర్ (కొనసాగింపు)

శ్రీమతి బి. సత్యవతి : అధ్యక్షా, 2006వ సంవత్సరంలో జులై ఆగస్టు నెలల్లో కురిసిన అధిక వర్షాలకు గాను శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలం, పెనుబర్తి గ్రామం లో జరిగిన పంట నష్టానికి ప్రభుత్వం వారు నష్ట పరిహారం చెల్లించడం జరిగింది. ఈ విధంగా చెల్లించిన నష్ట పరిహారంలో పొందూరు మండలంలో అవకతవ కలు జరిపించి ప్రభుత్వ ద్రవ్యాన్ని దుర్వినియోగం చేశారు. ఈ విషయంలో జిల్లా అధికారులకు పెనుబర్తి గ్రామ వాస్తవ్యులు కూన రఘురామ్ పాత్రో విన్నపాలు చేయగా తుదకు విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్సుమెంటు డైరె క్టర్ జనరల్, హైదరాబాదు వారికి సిఫార్సు చేయగా వారు దర్యాప్తు చేసి, పంట నష్టపోయిన వ్యక్తులకు రూ.1,18,474 పంట నష్టం, షుగర్ కేన్ నష్టం రూ.10,497 రికవరీ చేయాలని చెప్పడం జరిగింది. సదరు నివే దిక ప్రకారం తగిన చర్యలు తీసుకోవలసిందిగా సి.సి.ఎల్.ఎ. గారిని కోరడమైంది. కాని శ్రీకాకుళం వ్యవసాయ శాఖ వారు జిల్లా కలెక్టరు వారి నివేదిక ప్రకారం చర్యలు తీసుకొనక జాప్యం చేస్తున్నారు. కాబట్టి తక్షణం క్రమశి క్షణ చర్యలు తీసుకొనవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

(అంతరాయం)

MR. SPEAKER: Please resume your seats.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి(వ్యవసాయ శాఖా మంత్రి) : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను అధ్యక్షా.

నా అపీల్ ఏమిటంటే, ఈ రోజు కొత్త సభ్యులు 150 మంది వరకూ ఉన్నారు. ఇంతవరకూ మాట్లాడే అవకాశం రానటువంటి వారికి వాళ్ల వాళ్ల నియోజకవర్గం, జిల్లా సమస్యలు ప్రస్తావించడానికి మీరు వారికి అవ కాశం ఇచ్చారు. నేను రిక్వెస్టు చేస్తున్నాను. తెలుగుదేశం వైపు నుంచి కూడా పాపం చాలా మంది మాట్లాడాలని ఉత్సాహంతో ఉన్నారు. వారు మాట్లాడదలచుకున్న శాంతిభద్రతలు, కర్ఫ్యూ వంటివి అప్రాప్రియేషన్ బిల్లులో మాట్లాడటానికి వారికీ అవకాశం ఉంటుంది సార్. అదీ గాక ముఖ్యమంత్రి గారు 11 గంటలకు వారందరికీ ఉత్త రాలు కూడా రాస్తున్నారు. ఫ్లోర్ లీడర్సును అందరనూ నేను రిక్వెస్టు చేస్తున్నాను. దయచేసి మీరు వారిని కూర్చోమని చెప్పండి. ఒకరికొకరు కోఆపరేట్ చేసుకుందాము. పరిస్థితిని చల్లబరచేట్టు చూద్దాం గాని, అగ్రిపేట్ అయ్యేలా చూడటం కరెక్టు కాదు. కొత్త సభ్యులు చాలా మంది ఉన్నారు, వారికి అవకాశాలు కల్పించండి.

రెండవది, అప్రాప్రియేషన్ బిల్లు మీద మీరు మాట్లాడండి. అంతేగాని ఈ విధంగా స్టాల్ చేయడం అనేది ఏ మాత్రం భావ్యం కాదు సార్. అన్ని పొలిటికల్ పార్టీల వారు ఉన్నారు. You can also take their view Sir.

MR.SPEAKER: The House is adjourned for fifteen minutes.

(Then the House adjourned for fifteen minutes at 10-16 a.m.)

ఉ.10.40

( The House reassembled at 10-48 a.m. with the Hon'ble Speaker in the Chair )

## ప్రభుత్వ బిల్లు

## 2010, ఆంధ్రప్రదేశ్ విత్త బాధ్యత, బడ్జెట్ నిర్వహణ (సవరణ) బిల్లు

SRI GADE VENKATA REDDY (MINISTER FOR ENDOWMENTS): Mr. Speaker, Sir, With your permission, on behalf of the Chief Minister, I beg to move ;

"That the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2010 be taken into consideration".

MR.SPEAKER: Motion moved.

SRI GADE VENKATA REDDY:- Mr. Speaker Sir, The salient features of this Bill are......

( T.D.P. Members rushed to the Podium requesting the Speaker to allow discussion on the recent incidents occurred in the Old City.)

MR. SPEAKER: - The House is adjourned for half-an-hour.

( The House adjourned for half-an-hour at 10.52 AM)

ఉ. 12.20

(The House reassembled at 12.22 AM of the Clock of the House and the Hon'ble Speaker took the Chair.)

## ప్రభుత్వ బిల్లు (కొనసాగింపు)

## 2010, ఆంధ్రప్రదేశ్ విత్త బాధ్యత, బడ్జెట్ నిర్వహణ (సవరణ) బిల్లు (ఆమోదించబడినది)

SRI GADE VENKATA REDDY (ON BEHALF OF THE CHIEF MINISTER): Sir, I beg to move:

"That the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2010 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Minister garu, please explain the salient features of the Bill.

శ్రీ గాదె వెంకటరెడ్డి : అధ్యక్షా, ఈ 11 వ ఆర్థిక శాఖ రికమెండేషన్ ప్రకారం 2005 వ సంవత్సరంలో దీనిని పాస్ చేయడం జరిగింది. ఆ చట్టాన్ని అనుసరించి మనం ఈ నాడు ఈ బిల్లు ప్రవేశపెట్టడం జరుగుతోందని మనవి చేస్తున్నాను. ఆ తర్వాత ఈ బిల్లుకు సంబంధించినంత వరకూ, 2008-09 సంవత్సరంలో 3.5 శాతం ,2009 -10 లో 4 పర్సెంట్ తీసుకోవడానికి కూడా వుంది. కాబట్టి, ఈ బిల్లు సవరణను, సెక్షన్ 92 బి అమెండ్‌మెంట్‌ను తీసుకువస్తూ ఈ బిల్లు తీసుకు రావడం జరిగింది.

MR. SPEAKER: The question is:

"That the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2010 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

***CLAUSE 2, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE***

MR.SPEAKER: There are no amendments to Clauses 2 and 1, Enacting Formula and Long Title and they are before the House. The question is

"That Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI GADE VENKATA REDDY (ON BEHALF OF THE CHIEF MINISTER):

Sir, I beg to move:

"That the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2010 be passed."

MR.SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2010 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

## సభా కార్యక్రమము

## హైదరాబాద్ పాతబస్తీలోని శాంతి భద్రతల పరిస్థితి గురించి(కొనసాగింపు)

డా.కె. రోశయ్య : అధ్యక్షా, ఇంతకు ముందు కూడా ప్రస్తావన చేసి, మిగిలిన వారి అభిప్రాయాలను వ్యక్తం చేసేదానికి కూడా ఆస్కారం లేకుండా , మధ్యలోనే సభను వాయిదా వేసుకోవడం జరిగింది. నేను తమ అనుమతితో పెద్దలందరితో ఒక విజ్ఞాపన చేయాలనుకుంటున్నాను. తేది. 27 న ప్రారంభమై హైదరాబాదులో మరీ ముఖ్యంగా పాత బస్తీలో కొన్ని ప్రాంతాలలో, నాకు ఆ లొకాలిటీల పేర్లు తెలియవు కాబట్టి నేను ఆ పేర్లను స్పష్టంగా చెప్పలేను. పాతబస్తీలో ఉద్రిక్తమైన వాతావరణం చెలరేగి, అది చిలికి చిలికి గాలి వాన లాగా మారింది. మొట్టమొదట ఏదో జెండాలు కట్టుకునేదానిలో వివాదాలూ అవీ వచ్చి, ఒకరి మీద ఒకరు దాడి చేసుకోవడం దాకా వచ్చి, ఒక మనిషిని కత్తితో పొడవడం జరిగింది. కత్తితో పొడచినటువంటి వారు ఎవరో ఏమిటో మాత్రం తెలియదు. గాని ఒకరు మాత్రం మృతి చెందడం జరిగింది. ఆ విధంగా ఒకరు మరణించిన తర్వాత, అక్కడ ఆ విషయాలన్నీ కూడా పోలీసు వారు ఇన్వెస్టిగేట్ చేస్తున్నారు. మరొక వైపు నిన్నటి నుంచి ఎంతగా వారిద్దామని అనుకున్నప్పటికీ కూడా శాంతియుతమైన పరిస్థితి నెలకొని , ప్రజల జీవనానికి యిబ్బంది లేకుండా వుండాలంటే, కర్ఫ్యూ పెట్టడం అనివార్యం అని అనిపించి ముందు జాగ్రత్త చర్యగా అక్కడ కర్ఫ్యూ విధించడం జరిగింది. కర్ఫ్యూ వున్నటువంటి ప్రాంతంలో ఎక్కడో ఒకటి రెండు ఇన్సిడెంట్సు చివరి భాగంలో జరిగాయనే మాట కూడా యిప్పుడే మిత్రులు సభ ముందు ప్రస్తావన చేయడం జరిగింది.

ఏమైనప్పటికీ కూడా సభలో ప్రధాన ప్రతిపక్షానికి గాని, మిగిలిన పక్షాల వారికి గాని, అధికార పక్షంలో వున్నటువంటి కాంగ్రెసు వారికి గాని, అందరికీ నేను ఒకటే విజ్ఞాపన చేస్తున్నాను. రాష్ట్రంలో శాంతిని నెలకొల్పేదానికి, ఒక మంచి వాతావరణాన్ని నెలకొల్పేదానికి , హైదరాబాదుకు ఉన్నటువంటి గౌరవాన్ని, హైదరాబాదుకు వున్నటువంటి ప్రతిష్ఠను భంగపరచుకోకుండా, హైదరాబాదు ప్రాధాన్యత తగ్గిపోయి, దేశవిదేశాలలో చులకనయ్యే పరిస్థితి రాకుండా కాపాడవలసిన అవసరం ఎంతైనా వుంది. అంతేగాకుండా, ఈ దురదృష్టకరమైన సంఘటనల వల్ల ఎందరో యిబ్బందులపాలవుతున్నారు. ఈ రోజు విద్యార్థులు పరీక్షలకు వెళ్లవలసిన వారు పరీ

క్షలకు వెళ్లలేనటువంటి పరిస్థితి. ఒక వేళ ఏ ఫోర్సుతోనైనా వారిని పరీక్షలకు తీసుకు వెళ్లి కూర్చోబట్టినా కూడా, విద్యార్థులు మానసికమైన ప్రశాంతత లేక పరీక్షలు బాగా రాయలేనటువంటి, భయానకమైన వాతావరణం.

అలాగే చిన్నచిన్న వృత్తులు చేసుకుని జీవించే వారు కూడా వారి వృత్తులను సాఫీగా సాగించుకోవడానికి కూడా అవకాశం లేనటువంటి ఒక భయానకమైనటువంటి పరిస్థితి వస్తూవుంది. దీనిని వెంటనే మనం అందరం కూడా ముక్త కంఠంతో ఖండించి శాంతిని నెలకొల్పేదానికి ప్రయత్నం చేయవలసిన అవసరం వుంది.

అధ్యక్షా, నేను ముఖ్యమంత్రిగా ఒకటే మాట మనవి చేస్తున్నాను. నిష్పాక్షికంగా వ్యవహరించండి. దీనిలో ఎక్కడ తప్పు జరిగితే అక్కడ ఎంత పెద్ద వారు అయినప్పటికీ కూడా, తప్పుచేసినటువంటి వారిని ఉపేక్షించి గాని, పాక్షికంగా చూసీ చూడనట్లువుండటం గానీ కాకుండా తప్పకుండా శిక్షించాలి. అదే సమయంలో అమాయకులైనటువంటి వారికి రక్షణ కల్పించవలసిన అవసరం కూడా వుంది. అందువల్ల ఈ కర్ఫ్యూగానీ, యివన్నీ కూడా వాతావరణం అనుకూలంగా మార్చుకుని విత్‌డ్రా చేసుకునే పరిస్థితి వుండాలే తప్ప, రోజుల తరబడి కర్ఫ్యూను పొడిగించుకుంటూ వుంటే అది మనకేమాత్రం గౌరవప్రదం కాదు. ఇందులో ప్రభుత్వం చేసే కృషి ప్రభుత్వం చేస్తుంది. ప్రభుత్వం చేసే కృషికి తోడుగా మీ అందరి సహకారం కావాలని, సార్ నేను వినయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంతకుముందే నేను అన్నిపార్టీల పెద్దలను కూడా పిలచి ఈ విషయమై మాట్లాడటం జరిగింది. వారికి కూడా పరిస్థితులను అధికారుల ద్వారా వివరించేదానికి ప్రయత్నం చేశాం . వారందరి సహకారాన్ని ఈ సభ ద్వారా అడుగుతూ, నేను ఒక్కటే మాట మనవి చేస్తున్నాను, మనందరం కలిసి , శాసన సభ నుండి జనరల్ అప్పీల్ లాగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తే, యిది ముక్తకంఠంతో వుంటే ప్రజలకు ఒక విశ్వాసం పెరుగుతుందని, భరోసా పెరుగుతుందని, భయం తొలగి వారికి వారు ప్రశాంతత గల దారిలోకి వస్తారని ఆశిస్తూ, ఈ అభిప్రాయాన్ని మిగిలినటువంటి మిత్రులు, పార్టీల నాయకులూ కూడా అంగీకరిస్తారన్న ఆశాభావంతో సెలవు తీసుకుంటున్నాను.

మ 12.30

## ప్రభుత్వ బిల్లు

## 2010, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లు

SRI GADE VENKATA REDDY: Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation Bill, 2010 be taken into consideration."

(Interruptions)

MR. SPEAKER: Please resume your seats. Please resume your seats. Yes, Leader of Opposition.

## సభా కార్యక్రమము

## హైదరాబాద్ పాతబస్తీలోని శాంతి భద్రతల పరిస్థితి గురించి (కొనసాగింపు)

( అంతరాయం )

శ్రీ పయ్యావుల కేశవ్ (ఉరవకొండ) ః ముఖ్యమంత్రి గారు అప్పీలు చేసుకోమని అన్నారు, మైక్ ఇవ్వ కుండా బిల్లు పాస్ చేస్తే ఎట్లా సార్?

మిస్టర్ స్పీకర్ ః వున్న టైం అంతా కూడా వేస్ట్ చేసుకుంటూ వుంటే ఏం చేస్తాము?

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(కుప్పం) ః అధ్యక్షా, గడచిన మూడు రోజులుగా హైదరాబాద్‌లో పెద్ద యెత్తున అలజడి జరగడం వల్ల అమాయకులు దీనిలో చాలా సఫర్ అయ్యే పరిస్థితి వస్తూ వుంది. చాలా రోజుల తరువాత మళ్లీ హైదరాబాదులో ఇటువంటి సంఘటనలు జరగడం చాలా బాధాకరం. నేను నిన్న కూడా మాట్లా డినప్పుడు అప్పీల్ చెయ్యడమే కాకుండా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. కమ్యూనల్ టెన్షన్స్ అనేది చాలా సెన్సి టివ్ విషయం కూడా. ప్రభుత్వం చాలా అప్రమత్తంగా వుంటే తప్ప దీనిని పూర్తిగా మనం కంట్రోల్ చెయ్యలేము. ఆ విషయం అయితే ముందు ప్రభుత్వం గుర్తు పెట్టుకోవలసిన అవసరం వుంది. ఇప్పుడే ముఖ్యమంత్రి గారు చెప్పిన దాని ప్రకారం ప్రజల యొక్క సేఫ్టీ, వాళ్ల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వా నికి పూర్తిగా వుంది. ఆ బాధ్యత నెరవేర్చాల్సిన కర్తవ్యం కూడా ప్రభుత్వం పైన వుంది. ఈ రోజు మీరు ఎంత కఠి నంగా వ్యవహరిస్తే సిట్యుయేషన్ అంత ఈజీగా కంట్రోల్ అవుతుంది తప్ప మీరు గానీ ఏ మాత్రం మీనవేషాలు లెక్కవేస్తూ పోతే సామాన్య ప్రజానీకం దెబ్బతినే పరిస్థితి వస్తుంది.

MR. SPEAKER: Please conclude. As per the Agenda we have to take up Appropriation Bill. Please conclude. Please conclude. Please resume your seats. What can I do? I am asking him to please conclude because we are way behind our agenda. Please conclude.

(Interruptions)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః మొదటి రోజున మీరు గానీ గట్టిగా వుండి వుంటే పరిస్థితి ఈ పరి స్థితికి వచ్చేది కాదు. ఆ రోజు కొంచెం ఉదాసీనత చూపించడం వల్ల నిన్న కర్ఫ్యూ పెట్టే పరిస్థితి వచ్చింది. కర్ఫ్యూ వల్ల అమాయకులైన ప్రజలు చాలా ఇబ్బందుల పాలౌతారు. నిత్యావసర వస్తువులు కూడా కొనే పరిస్థితి లేదు. బయట ఏదైనా పనికి పోవాలంటే వెళ్లే పరిస్థితి లేదు. చాలా ఇబ్బందులు వస్తాయి. నిన్న కూడా ఒక మాట చెప్పాను. ఈ రోజు కూడా చాలా స్పష్టంగా చెబుతున్నాను. ఈరోజు ప్రజలు కష్టాలలో వున్నప్పుడు, లా అండ్ ఆర్డర్ లేనప్పుడు దీనిని రాజకీయంగా చేయాలనో, ఎక్స్‌ప్లాయిట్ చేయాలనో మేము ఎప్పుడూ ఆశించడం లేదు, ఆలోచించడం లేదు, ఆ ఆలోచన కూడా లేదు మా పార్టీకి. కానీ ఒక ప్రతిపక్షంగా మేము పూర్తిగా మీకు సహకరించినా ఈ రోజు పేపర్లో కొన్ని ఆర్టికల్స్ వస్తున్నాయి. మీ వాళ్లు కూడా చెప్పే పరిస్థితికి వస్తున్నారు. అది కూడా మీరు ఆలోచించవలసిన అవసరం వుంది. ఎవరు మీవాళ్లు వున్నా, లేకపోతే అదృశ్య శక్తులు ఎవరైనా వున్నా వాళ్లను కూడా సీరియస్‌గా పనిష్ చేస్తే తప్ప ఈ సమస్య పూర్తిగా కంట్రోల్ అయ్యే పరిస్థితి వుండదు. ఆ విషయం కూడా మీరు గుర్తు పెట్టుకోవలసిన అవసరం వుంది. ఈరోజు నేను ఇక్కడ మాట్లాడితే.........

( అంతరాయం)

MR. SPEAKER: Please conclude. Yes, Please conclude.

SRI NARA CHANDRABABU NAIDU: Sir, one thing. మీరు చప్పట్లు కొడుతున్నారు,పేపర్లో వచ్చిన ఆర్టికల్స్‌ను మీరు ఎవరూ కాదని అనలేరు. ఎంపిలు., ఎంఎల్ఏలు., మాట్లాడే పరిస్థితి వచ్చింది. ఇప్పుడు కూడా ఆ విషయం నేను మాట్లాడడం లేదు. చాలా ఫోరమ్స్ వున్నాయి. మాట్లాడే అవసరం అయితే ఇక్కడ ఈ హౌస్‌లో మాట్లాడుతున్నాను. ఈ రోజు నేను ఆ విషయం మాట్లాడడం లేదు. రాజకీయాలకు అతీతంగా హైదరాబాదును కాపాడడానికి నేను మాట్లాడుతున్నాను. వీళ్లు ఇక్కడ నా ముందర అనచ్చుగానీ మీరు బయటకు వెళ్లి మాట్లాడండి. మీ మెంబర్స్ మాట్లాడిన దానికి మీరు సమాధానం చెప్పుకోండి, నేను తరువాత మాట్లాడతాను. ఆ విషయం మీరు గుర్తుపెట్టుకోవాలి. ఈ సందర్భంగా ఈ విషయాన్ని మళ్లీ మనం చర్చించుకొనే అవకాశం లేని దానిని ప్రెస్ చేయడం లేదు. కానీ హైదరాబాదులో వున్న ప్రజానీకం అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. మీరంతా కూడా భావోద్రేకాలకు లోను కాకుండా, ఏదో కొంతమంది రెచ్చగొడితే రెచ్చిపోకుండా హైదరాబాదులో శాంతిని పరిరక్షించుకోవాలి, లా అండ్ ఆర్డర్‌ను కాపాడవలసిన బాధ్యత ప్రజలందరి పైన వుంది. ప్రజలందరికీ నేను విజ్ఞప్తి చేస్తున్నాను. లా అండ్ ఆర్డర్‌ను కాపాడుకోవడం కోసం అన్ని విధాలా సహకరించమని, అదే మాదిరిగా శాంతిని పరిరక్షించడం కోసం అన్ని వర్గాలు, అన్ని మతాల ప్రజలందరూ కూడా పూర్తిగా సహకరించాలని తెలుగుదేశం పార్టీ తరపున మరొకసారి హైదరాబాదులో వుండే ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. అంతేగాకుండా రాష్ట్రంలో కూడా కొన్ని చోట్ల అలాంటివి వస్తున్నాయి. అలాంటి ప్రదేశాలలో వున్న ప్రజలందరినీ కూడా కోరుతున్నాను. ఈరోజు మనం ఆర్థికంగా ముందుకు పోవాలన్నా, లేకపోతే అభివృద్ధి కార్యక్రమాలు ఇంకా సాగించాలన్నా మొట్టమొదటిసారిగా కావలసింది శాంతి కావాలి.

( అంతరాయం )

MR. SPEAKER: Please conclude. Yes. Please conclude.

SRI G. MUDDUKRISHNAMA NAIDU (NAGARI) : He is leader of 92 MLAs.,

డా. నాగం జనార్ధన రెడ్డి : అప్పీలుకు కూడా మాకు అవకాశం లేదా?

(అంతరాయం)

MR. SPEAKER : Please conclude. Please resume your seat. I tell Ministers also. I tell every one to please conclude. That does not mean insult. If you do not know even the Parliamentary practices what can I do? It is a request asking him to conclude. I am requesting so many Ministers so many times also.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ప్రజలకు మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నాను. వారందరూ కూడా సంయమనం పాటించవలసిన అవసరం వుంది. శాంతిని పరిరక్షించాలని మరొక్కసారి హైదరాబాదులో వున్న ప్రజానీకాన్ని అందరినీ కోరుతూ, ఆ విధంగా చేస్తారని ఆశిస్తున్నాను. ఈ సందర్భంగా నేను చెప్పేదేమంటే ఈ హౌస్‌లో మీకేదైనా ఇబ్బంది వుంటే చెప్పండి. ఒక ప్రధాన ప్రతిపక్షంగా మాట్లాడవద్దని అంటే మేము గమ్మున కూర్చుంటాము గానీ.........

మిస్టర్ స్పీకర్ : నాకేమీ ఇబ్బంది లేదండి.

SRI NARA CHANDRABABU NAIDU : It is democracy. మీకు తెలుసు, మాకు కూడా తెలుసండీ. మేము చెప్పింది వినాలి. ఇప్పుడు మాకు ఒక్క నిమిషం అవకాశం ఇవ్వాలి. మాకు కూడా మనోభావాలు వుంటాయి, హక్కులు వున్నాయి. ఆ విషయం మీరు గుర్తుపెట్టుకోవాలి. ఈరోజు ముఖ్యమంత్రి గారు మాట్లాడితే మేము సహకరించాము, హౌస్‌లో పూర్తిగా సహకరించాలని అనుకుంటున్నాము. హౌస్‌లో ముఖ్యమంత్రి గారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత లేకుంటే ఒక అప్పీల్ చేసిన తరువాత దాని పైన స్పందించే అవకాశం మాకుంది, అధికారం కూడా మాకు వుంది, వారు అప్పీలు చేయమని కూడా చెప్పారు.

MR. SPEAKER : Please conclude.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : కాదండీ, నేను మాట్లాడుతూ వుంటే ప్లీజ్ కంక్లూడ్, ప్లీజ్ కంక్లూడ్ అంటూ వుంటే ఆ విధానం కరెక్ట్ కాదు. మీరు అపార్థం చేసుకోవద్దండి. మేము కూడా ఈ హౌస్‌లో చాలా రోజుల నుండి వున్నాము కానీ ప్రతి అణువణువున ప్రతి ఒక్కసారి మమ్ములను బాధపెట్టే విధంగా మీరు మాట్లాడుతున్నారు. మేము కన్‌ఫ్రాంటేషన్‌కు ఇక్కడకు రాలేదు.

మిస్టర్ స్పీకర్ : మిమ్ములను బాధ పెట్టవలసిన అవసరం నాకు లేదు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : మీ ప్రవర్తన కరెక్ట్ కాదు. ఆ ఛైర్‌ను నేను కోరేదేమంటే మీరు నిష్పాక్షికంగా వుండండి. మేము కూడా గంటల తరబడి మాట్లాడడం లేదు. నేను ప్రతిపక్ష నాయకుడిగా ఎంత వరకు మాట్లాడాలో అంత వరకే మాట్లాడుతున్నాను. అది మీరు గుర్తుపెట్టుకొని ప్రవర్తిస్తే చాలా బాగుంటుంది. ఆ ఛైర్ గౌరవం కాపాడే విధంగా మీరు చెయ్యండి, మేము పూర్తిగా సహకరిస్తాము.

MR. SPEAKER: Please do your part of duty properly. Please resume your seat. Please do your part of duty as Leader of Opposition. I know how to do my duty. Please resume your seat. Please resume your seat.

( అంతరాయం )

మ.12.40

శ్రీ బండారు సత్యానందరావు (కొత్తపేట) : అధ్యక్షా, గత మూడు రోజులుగా హైదరాబాదు నగరంలో జరుగుతున్న సంఘటనలు చాలా దురదృష్టకరమైనవి. జండాలకు సంబంధించిన వివాదాల వల్ల ఈ విధంగా జరగటం చాలా బాధాకరం. ఇది చాలా సున్నితమైన సమస్య. ఎవరు ఏ పార్టీ వారైనా ఈ సంఘటన గురించి వేరే విధంగా మాట్లాడట మన్నది సందర్భం కాదు. సముచితం కూడా కాదు. అక్కడి పరిస్థితులను చక్కదిద్దేందుకు అందరం కృషి చెయ్యాలి. అక్కడి ప్రజల రక్షణ విషయంలో ప్రభుత్వం రాజీలేని విధంగా నిష్పక్షపాతంగా వ్యవహరించాలి.

MR.SPEAKER: Please make an appeal and close it.

శ్రీ బండారు సత్యానంద రావు: అక్కడ కర్ఫ్యూ విధించటం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా సామాన్య ప్రజలు, రోజువారీగా పనులు చేసుకొని బ్రతికే పేద ప్రజలు, తోపుడు బళ్ల వారు, పరీక్షలు రాస్తున్న విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత తరుణంలో ఈ ఘటన ఎలా జరిగిందనేది విశ్లేషించవలసిన అవసరం లేదు. కాని మనం ప్రస్తుతం అక్కడ ప్రశాంత వాతావరణాన్ని ఏర్పాటు చేయటానికి కృషి చెయ్యాల్సిన అవసరముంది.

MR.SPEAKER: Please conclude.

శ్రీ బండారు సత్యానంద రావు: ప్రజలందరూ సమన్వయంతో వ్యవహరించి అక్కడ శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పటానికి కృషి చేసి హైదరాబాదు నగరానికున్న ప్రతిష్ఠ మంట కలవకుండా కాపాడుకోవలసిన అవసరముంది. మా పార్టీ అధ్యక్షులు చిరంజీవి గారు కూడా హైదరాబాదు ప్రతిష్ఠను కాపాడాలని మా పార్టీ తరపున అందర్నీ వేడుకున్నారు. చిన్న చిన్న విషయాలను పట్టించుకోకుండా అందరూ కలిసికట్టుగా సమన్వయంతో వ్యవహరించి అక్కడ శాంతియుత వాతావరణం ఏర్పడేందుకు తోడ్పడాలి. ప్రభుత్వం కూడా రక్షణ విషయంలో రాజీలేని విధంగా నిష్పక్షపాతంగా వ్యవహరించి ప్రజలను కాపాడాలని మేము అపీల్ చేస్తున్నాము. ప్రజలు కూడా అక్కడ శాంతి నెలకొనేందుకు కృషి చెయ్యాలని వేడుకుంటున్నాము.

جناب سید احمد پاشاہ قادری (Sri Syed Ahmed Pasha Quadri, Charminar Constituency): جناب اسپیکر صاحب! عظیم تر شہر حیدرآباد میں تین دن سے جو ہنگامہ ہو رہا ہے، اور فرقہ پرستی کا جو ناچ ناچا جا رہا ہے، وہ انتہائی بدبختانہ ہے۔ حیدرآباد میں آج اتحاد و بھائی چارگی کی فضاء کو پھر ایک بار مکدر کیا گیا ہے، خراب کیا گیا ہے۔ آج سے چند مہینے پہلے ریاست کے مختلف حصوں میں ہر جگہ تشدد پھوٹ پڑا تھا، لیکن حیدرآباد کے پرانے شہر کا حصہ اور شہر کے دیگر حصے پر امن تھے، لیکن آج حالات اس قدر نازک ہو گئے ہیں کہ حکومت شہر حیدرآباد کے پرانے شہر میں کرفیو لگانے پر مجبور ہو گئی۔ سوال یہ پیدا ہوتا ہے کہ جن لوگوں نے ان حالات کو بگاڑا، جن لوگوں نے غریب لوگوں کو اپنے تشدد کا نشانہ بنایا، ان لوگوں کے خلاف حکومت کاروائی کرے، اور حیدرآباد کو پھر ایک مرتبہ امن کا گہوارہ بنانے میں حکومت موثر اقدامات کرے۔ ہماری ایم۔آئی۔ایم۔ پارٹی کے فلور لیڈر، جناب اکبرالدین اویسی نے کل اور آج کے اجلاس میں حکومت کے سامنے کافی تفصیلات پیش کی ہیں۔ آج میں آپ کے ذریعہ حکومت سے ایک اپیل کرنا چاہوں گا کہ وہ پولیس کے عہدہ داروں کو غیر جانب دارانہ کام کرنے کی ہدایت دے، کیونکہ امن کی بحالی میں سب سے اہم رول اگر کسی کا ہوتا ہے تو وہ پولیس کا ہوتا ہے۔ آپ بے قصور لوگوں کو گرفتار نہ کریں، اور جتنے بے قصور لوگوں کو گرفتار کیا گیا ہے، ان کو رہا کریں۔ آپ کے ذریعہ یقیناً ہم عوام سے بھی اپیل کریں گے کہ وہ حیدرآباد میں امن کو برقرار رکھیں، اور حکومت سے متعدد مرتبہ ہماری گزارش رہی ہے کہ ہم امن کی برقراری میں تعاون کرتے آئے ہیں اور کرتے رہیں گے، لیکن حکومت انتہائی سنجیدگی سے کام کرے۔ مجلس اتحادالمسلمین کے پاس وہ تمام ریکارڈس موجود ہیں کہ ان ہنگاموں کے ذمہ دار کن کن پارٹیوں کے لوگ ہیں۔ حکومت کی نوٹس میں ہم نے اس بات کو پیش کیا ہے۔ آپ ان کے خلاف ایکشن لیجئے اور حیدرآباد میں امن کو برقرار رکھنے میں موثر طور پر اقدامات کریں۔ کل سے ڈگری کے امتحانات شروع ہونے والے ہیں، حکومت کو چاہئے کہ وہ فوراً اس کے تعلق سے کوئی اعلان کرے کہ کیسے طلباء جا کر امتحانات میں حصہ لے سکتے ہیں، ان کے لئے حکومت نے کیا پروگرام بنایا ہے، اس کا بھی اعلان کرے۔

శ్రీ గుండ మల్లేష్(బెల్లంపల్లి)ః అధ్యక్షా, చాలా కాలం తరువాత మన రాజధాని, మనందరికీ గుండెకాయ లాంటి నగరంలోని పాత బస్తీలో జరిగిన దురదృష్టకరమైన సంఘటనలు చాలా బాధ కలిగించినటువంటి ఘటనలు. ఇలాంటివి జరగాల్సిన అవసరం లేకుండె. అతి సున్నితమైన, భావోద్వేగాలు పెరిగేటటువంటి, వాతావరణం కలుషితం అయ్యే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదు. ఒక రాజకీయ కుతంత్రంతో కూడిన ఇలాంటి సంఘటనలు క్షమించరానివి, సహించరానివి. ఎందుకంటే ఇవి పౌర జీవితానికి భంగం కలిగిస్తాయి. ప్రజల మధ్య విఘాతం సృష్టించి వారి మధ్య భావోద్వేగాలను పెంచే దురదృష్టకరమైన సంఘటనలు ఇవి అని మనవి చేస్తున్నాను. ఇలాంటి వాటి నుంచి కాపాడుకునే విషయంలో ఇక్కడున్న రాజకీయ పార్టీల్లో ఎవరికీ ఎలాంటి అభ్యంతరం ఉండదు. అక్కడ శాంతి, సహనాన్ని పాటించాల్సిన అవసరం ఉందని నేను మీ ద్వారా తెలియచేస్తున్నాను. మీ ద్వారా ఒక విషయాన్ని చెప్పటం భావ్యమని నేను భావిస్తున్నాను. అదేమిటంటే, హైదరాబాద్ నగరంలో పండుగ సందర్భాల్లో హిందువులు గానీ, ముస్లింలు గానీ, క్రైస్తవులు గానీ జెండాలు ఎగరవేసుకునే సందర్భంలో నియమ నిబంధనలు పాటించాల్సిన అవసరం ఉంది. అట్లా పాటించక పోవడం వలన నువ్వా, నేనా అనే పద్ధతిలో అది తగాదాలుగా మారి చాలా ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఇలాంటి జెండాలు ఒకటి రెండు రోజుల కంటే ఎక్కువ రోజులు ఉండటానికి వీలు లేదు. అలాగే ముందు పర్మిషన్ లేకుండా ఇట్లాంటివి పెట్టకుండా కట్టుదిట్టం చేయాలి. అట్లాగే పండుగ అయిపోయిన

తరువాత వాళ్లంతట వాళ్లే ఆ జెండాలను తీసివేసే విధంగానూ, అలా తీసివేయక పోతే ఎంసిహెచ్ అధికారులే వాటిని తొలగించే విధంగా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఏమైనప్పటికీ శాంతి భద్రతలు కాపాడే విషయంలో పోలీసులు చాలా జాగ్రత్తగా, బాధ్యతతో వ్యవహరించవలసిన అవసరం ఉంది. ఎవరైతే రెచ్చగొట్టే చర్యలకు పాల్పడతారో అలాంటి వారిని నిర్మొహమాటంగా అణచి వేయవలసిన అవసరం ఉంది. ఇదే సందర్భంలో నేను మనవి చేసేదేమంటే అమాయకులను వేధించే చర్యలు, అరెస్టు చేసే చర్యలు మానుకోవాలి. ప్రభుత్వం అక్కడ ఎవరైనా సరే కవ్వింపు చర్యలకు పాల్పడితే వారిని నిర్దాక్షిణ్యంగా అణచి వేసే చర్యలు చేపట్టాలి. ప్రజలు కూడా ఎలాంటి కవ్వింపు చర్యలకు పాల్పడకుండా శాంతియుత వాతావరణంలో పండుగలు నిర్వహించుకోవాలి. మేమంతా శాంతియుత వాతావరణానికి అనుకూలం. కవ్వింపు చర్యలకు తావు ఉండకూడదనుకునే వాళ్లం. కాబట్టి ఈరోజు నగర ప్రజలు కానీ రాష్ట్రంలో ఉన్న ప్రజలు కానీ సమన్వయంతో వ్యవహరించి శాంతియుత వాతావరణంలోసహజీవనం కొనసాగించేందుకు వీలుగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలి. ఈ సంఘటనకు సంబంధించి బాధ్యులైన వారిపై తగు చర్యలు తీసుకోవడానికి ఒక విచారణ కమిటీని వేయాలని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి.కిషన్ రెడ్డి : అధ్యక్షా, 27వ తేదీన ప్రారంభమైన చిన్న గొడవ చాలా దూరం వెళ్లింది. ఇది చాలా దురదృష్టకరం. ఎందుకో ఇలాంటి సంఘటనలు పాతపట్నంలోనే జరుగుతాయి కానీ బయట జరుగవు. ఇలాంటి సంఘటనలు ఎక్కడా జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. గత కొన్ని రోజులుగా పాతపట్నంలో పని చేస్తున్న పోలీసులను తమ విధులు సరిగా చేయనీయకుండా ట్రాన్స్‌ఫర్లు చేసి వేధించారు. ఆ కారణంగా పోలీసులు సరైన చర్య తీసుకోవాలా వద్దా అని వెనుకా ముందు ఆడేవారు. కానీ ముఖ్యమంత్రి గారు నేను పోలీసులకు పూర్తి స్వేచ్ఛ, అధికారాలు ఇస్తున్నానని చెప్పడం వల్ల పోలీసులు ఇప్పుడైనా కఠినంగా అణచి వేయడానికి కృషి చేస్తారు. ఇది గతంలో లేదు. ఎందుకంటే ఎప్పుడు పోలీసులు ఎవర్ని అరెస్టు చేసినా, యాంటీ సోషల్ ఎలిమెంట్స్‌ను పట్టుకున్నా రాజకీయ జోక్యం చేసుకొని వాళ్లు ఆడిందే ఆటగా పాడిందే పాటగా పాతపట్నంలో ఉండేది. అందువల్లనే ఇలాంటి పరిస్థితి ఈరోజు వచ్చింది. అందువలన ఈరోజు నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే ఇలాంటి సంఘటనలు జరుగకుండా ఉక్కుపాదంతో మతోన్మాద శక్తులను అణచి వేయవలసిన అవసరం ఉంది. అట్లాగే నగరంలోని శాంతి భద్రతల పరిస్థితిని పరిరక్షించుకోవలసిన అవసరం ఉంది. ఈ విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించి మత సామరస్యాన్ని పెంపొదించి శాంతి భద్రతల పరిస్థితిని నెలకొల్పాలి. ఈ సంఘటన వెనుక కుట్ర ఏదైనా ఉంటే సమగ్రమైన దర్యాప్తు జరిపి దోషులెవ్వరో, వారి కుట్ర ఏమిటో తేల్చాల్సిన అవసరం ఉంది. పాతపట్నంలో అనేక మతాల వారు సహజీవనం కొనసాగిస్తున్నారు. ఎవరి మత విశ్వాసాలకు అనుగుణంగా వారు తమ జీవనాన్ని కొనసాగించే విధంగా శాంతియుత సహజీవనం పెంపొందే విధంగా చర్యలు తీసుకోవాలి. ఇలాంటి సంఘటనలు జరుగుతున్న పరిస్థితుల్లో అక్కడ మైనారిటీగా ఉన్న కొంత మంది ప్రజలు బస్తీలలో తమ ఇళ్లు ఖాళీ చేసి వెళ్లిపోయారు. మిగిలిన వాళ్లను కూడా ఖాళీ చేయించేందుకు కుట్రలు చేస్తున్నారు. అక్కడ మైనారిటీ గా ఉన్నవారిని అనేక రకాలుగా వేధిస్తున్నారు. ఇలాంటి వాటినన్నింటిని అరికట్టి అక్కడ శాంతియుత వాతావరణాన్ని, మత సామరస్యాన్ని పెంచాలని, ప్రజల మధ్య శాంతియుత సహజీవనాన్ని పెంపొందించాలని, అందరూ సంయమనం పాటించాలని మీద్వారా కోరుతున్నాను. ప్రజలకు కూడా విజ్ఞప్తి చేస్తున్నాను.

మ.12.50

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ) : అధ్యక్షా, హైదరాబాదులో మొన్నటి వరకు కొన్ని ఉద్యమాలు నడిచినటువంటి విషయం మనకందరికీ తెలుసు. ఇప్పుడిప్పుడే నగరం కోలుకుంటోంది. ఇటువంటి పరిస్థితుల్లో మళ్లీ హైదరాబాదు పాత నగరంలో అల్లర్లు జరగడం మొదలైంది, ఇది చాలా దురదృష్టకరమైన విషయం . అయితే ఈ అల్లర్లు ఎందుకు జరుగుతున్నాయి, ఎవరు దీని వెనకాల వున్నారు, ఏ శక్తులు వీటిని ప్రేరేపిస్తున్నాయి, పరోక్షంగా వున్న వారు గానీ, ప్రత్యక్షంగా ఉన్న వారు గానీ, ఎందుకు ఈరకంగా చేస్తున్నారనే విషయాన్ని చాలా లోతుగా ఈరోజు పరిశీలించవలసిన అవసరం వుంది. కొంతమంది కావాలని, ఉద్దేశపూర్వకంగా ఈవిధంగా చేస్తున్నారని పోలీసు కమిషనర్ తన ప్రకటనలో పేర్కొన్నారు. అధికార పార్టీకి చెందిన కొంతమంది పార్లమెంటు సభ్యులు, శాసనసభ సభ్యులు ఈ సంఘటకు సంబంధించి తలో రకంగా ప్రకటనలు ఇవ్వడం జరుగుతోంది. చాలా సున్నితమైన అంశం కాబట్టి, ఇలాంటి అల్లర్లు జరిగినపుడు చాలా జాగ్రత్తగా ఆలోచించి, ఆ అల్లర్లు చల్లార్చడానికి అవసరమైన పద్ధతిలో మాట్లాడాలే తప్ప అల్లర్లను పెంచేటటువంటి పద్ధతుల్లో మాట్లాడడం సరైనది కాదు. ఇది రాజకీయ కుట్రతో జరిగిందని కొంతమంది, మతపరమైన కుట్రతో జరిగిందని మరికొంత మంది, మరొక కుట్రతో జరిగిందని ఇలా ఎవరి ఇష్టం వచ్చినట్లుగా వారు మాట్లాడడం జరుగుతోంది. ఈవి ధంగా మాట్లాడడం అధికార పార్టీకి చెందిన వారికి ఒక అలవాటుగా మారింది. తెలంగాణా ఉద్యమం జరిగినపుడు గానీ, ఇటువంటి ఘర్షణలు చోటు చేసుకున్నపుడు గానీ ఎవరు పడితే వాళ్లు స్వేచ్ఛగా మాట్లాడుతారు. ఈవిధంగా వాళ్లు మాట్లాడడం వల్ల ప్రజల్లోకి ఒక చెడ్డ మెస్సేజ్ వెళుతుంది. దీన్ని చాలా సీరియస్‌గా తీసుకోవాలి. ప్రతిపక్షాలకంటె ఎక్కువగా చాలా జాగ్రత్తగా అధికార పార్టీవాళ్లు మాట్లాడాలి, తాము మాట్లాడిన ప్రతి మాటయొక్క ప్రభావం ఎలా వుంటుందో గుర్తెరిగి, కాస్త సోయిలో ఉంచుకుని మాట్లాడాలి. ఏది మాట్లాడినా అది చెల్లుబాటు అవుతోంది ఆపార్టీలో . మరి అని ఏమి పార్టీయో, ఏమి సముద్రమో అర్థం కావడం లేదు.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అభ్యంతరం)

ఆగండి , చెబుతా . దీనివల్లే ఈరోజు సమస్యలన్నీ వస్తున్నాయి. మీ మాటలు, చేసిన పాపాల వల్లే ఈ నష్టం జరుగుతోంది. వీటి వల్ల సమస్యలు పెరిగిపోతున్నాయి. కాబట్టి మేము ముఖ్యమంత్రిగారిని కోరేదేమంటే – ఎవరు దీని వెనకాల ఉన్నా , ఎవరు cunning చేస్తున్నా, ఎవరి కుట్ర వున్నా మీరు వారి విషయంలో నిర్దాక్షిణ్యంగా వ్యవహరించండి. దీని వెనకాల ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఉన్నటువంటి శక్తులను కఠినంగా,ఉక్కుపాదంతో అణచివేసే ప్రయత్నం చేయండి. మతపరమైన పండగలు వచ్చినపుడు – మీరు అనుమతిచ్చే లెటర్‌లోనే స్పష్టంగా పేర్కొనండి, వాళ్ల కార్యక్రమాలు, ఫంక్షన్స్ అయిపోయిన తర్వాత వెంటనే ఎవరు కట్టిన జెండాలను వాళ్లే తీసేయాలని చెప్పండి. జెండాల పంచాయితీ, దేవుళ్ల పంచాయితీ – సార్, ఆ దేవుళ్లందరూ సమావేశమై, ఏమిటి, ఈ మానవులు ఈ రకమైన పాపాలు చేస్తున్నారు మన పేరు చెప్పి అనుకున్నారట. వాళ్లు కూడా క్షమించరు సార్. After all , ఈ మానవులు ఇలా చేస్తున్నారేమిటని వాళ్లు కూడా సమావేశమై ఏమి చేయాలో నిర్ణయం తీసుకుంటారు. దేవుళ్లను అడ్డుపెట్టుకుని, జెండాలను అడ్డుపెట్టుకుని, పదవులను అడ్డుపెట్టుకుని, స్వార్థ అవకాశవాద రాజకీయాలకు పాల్పడితే అటువంటి వారిని ఆ దేవుళ్లే శిక్షిస్తారు. అటువంటి నీచమైన పనులకు ఎవరూ కూడా పాల్పడకూడదు. ఈ విషయంలో మాత్రం ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి. మా అందరి సహకారం ఉంటుంది. హైదరాబాదు పాతబస్తీలో ఇటువంటి సంఘటనలు చోటుచేసుకున్నపుడు రాష్ట్ర ప్రజలు, మనమందరూ కూడా కలిసి మానవత్వంతో,

సెక్యులరిజాన్ని కాపాడడానికి, శాంతిభద్రతలను కాపాడడానికి ఒకే రకమైన ఆలోచనతో వ్యవహరించాలని కోరుతూ, జరిగిన సంఘటన విషయంలో ప్రభుత్వం కఠిన  చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ యన్. జయప్రకాశ్ నారాయణ (కూకట్‌పల్లి) : అధ్యక్షా, 2010 లో కూడా ఇంకా కులం పేరుతోనో, మతం పేరుతోనో, ప్రాంతాల పేరుతోనో విద్వేషాలు రేగుతున్నాయంటే ఈ జాతి నిర్మాణం పూర్తి కాలేదు, ఇంకా వెలితి ఉంది.  సార్, మీవెనుక ఉన్నటువంటి జాతిపిత, బాపూ ... ఈశ్వరు అల్లా తేరే నామ్ అని ఈ జాతి ఐక్యత కోసం, మత సామరస్యం కోసం తన ప్రాణాలనే బలిపెట్టారు.  ఆయన పోయిన 62 ఏళ్ల తర్వాత కూడా ఇంకా ఇలాంటివి అడపాదడపా జరుగుతూనే ఉన్నాయి.  వాటి గురించి మనం చర్చించుకోవలసి రావడం  చాలా దురదృష్టకరం .  ఈ సమస్య అందరిది,  ఈ రాష్ట్రం మొత్తానిది, ఈ దేశం మొత్తానిది, ఈ నగరానిది, ఈసభలో వున్న అన్ని రాజకీయ పక్షాలది.  ఇది ఏ ఒక్కరి సమస్యా కాదు.   ఈ సమస్యను ఎదుర్కోవడంలో మనమందరమూ కలిసే ఉన్నాం .  ఆ సంకేతం ఈ సభ ద్వారా చాలా స్పష్టంగా  ఈ రాష్ట్ర ప్రజలకు, ఈదేశ ప్రజలకు వెళ్లాలి.  మన రాష్ట్ర పోలీసు యంత్రాంగానికి, పాలనా యంత్రాంగానికి  సామర్థ్యం వుంది, అనుభవం వుంది, ఈ అల్లర్లను అదుపు చేసే శక్తి వుంది.  ఈరోజు ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. ఈవిషయంలో  పోలీసు యంత్రాంగానికి పూర్తి స్వతంత్ర ప్రతిపత్తిని ఇస్తున్నాం, ఏవిధమైన రాజకీయ జోక్యం గానీ, పక్షపాతం గానీ వుండదని చెప్పారు.  పోలీసు యంత్రాంగానికి ఈ సభ ద్వారా తెలియజేసేదేమంటే– ఇటువంటి విషయాలలో  నిష్పక్షపాతంగా, నిర్మొహమాటంగా, కఠినాతి కఠినంగా వ్యవహరించండి, అవసరమైతే నిర్దాక్షిణ్యంగా వ్యవహరించండి.   ఎట్టిపరిస్థితుల్లో శాంతిభద్రతలను పునరుద్ధరించండి.   ఒక్క రోజు ఆలస్యమైనా,  సమాజంలో ఈ అల్లకొల్లాలు ఉన్నట్లయితే,  లబ్ధిపొందే వర్గాలకు మనం ఊతం ఇచ్చినట్లవుతుంది, ఆ అవకాశం ఇవ్వబోకండి.   ముఖ్యమంత్రిగారు మరొక హామీ కూడా ఇచ్చారు. సామాన్యులకు కడగండ్లు లేకుండా, మంచినీళ్లు గానీ, నిత్యావసర వస్తువులకు ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు.   కొన్ని రోజుల్లో  లారీల వాళ్లు కూడా సమ్మె చేస్తామంటున్నారు.   దాన్ని కూడా నిలువరించడానికి ముఖ్యమంత్రిగారు ప్రయత్నం చేస్తారని నేను ఆశిస్తున్నాను.

అధ్యక్షా, అన్ని పార్టీల తరఫున, సభ తరఫున నేను ప్రత్యేకంగా మీడియాకు చేసే విజ్ఞప్తి ఏమంటే – దయచేసి సంయమనం పాటించండి.  దయచేసి గోరంతలు కొండంతలు చేయకండి.  స్థానికంగా పొరపాట్లు జరిగినా కూడా  ఆ సంఘటనలను పదేపదే చూపడం వల్ల, ప్రచురించడం వల్ల పరిస్థితులు చేయిదాటిపోయే ప్రమాదం ఏర్పడుతుంది.  ప్రజల మనోభావాలు దెబ్బతినే అవకాశం ఉంటే, దయచేసి పూర్తిగా సంయమనం పాటించండి.  ప్రజలకు శాంతిని పెంచే అవకాశం కల్పించండి.  అధ్యక్షా, చివరగా – రవీంద్రనాథ్ ఠాగూర్ ఒక విషయం చెప్పారు. " కృత్రిమమైన అడ్డుగోడలు ఈదేశాన్ని ముక్కలు చేస్తున్నాయి, ఈ దేశాన్ని కృత్రిమమైన అడ్డుగోడలు లేకుండా  వుండే దారిన నడిపించు మహాప్రభో " అని వేడుకున్నారు.  Where narrow domestic walls  do not fragment our nation....  అలాంటి లోకంలోకి ఈదేశాన్ని తీసుకెళ్లడానికి ఈ సభ, ఈదేశంలోని అన్ని రాజకీయపక్షాలు, సమాజంలోని అన్ని వర్గాలు కలిసి వస్తాయని ఆశిస్తూ, ఇలాంటి చర్చ ఈ 13వ శాసనసభలో మళ్లీ  జరిగే అవకాశం  ఉండకూడదని కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు నమస్కారాలు  తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క(మథిర) : అధ్యక్షా, హిందూ-ముస్లిం భాయి భాయి అని పూజ్య బాపూజీ చెప్పిన సిద్ధాంతానికి పూర్తిగా కట్టుబడి, నమ్మిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ఈరోజు ఈరాష్ట్రప్రభుత్వం నడుస్తోంది. దీనికి ప్రముఖ గాంధేయవాది డాక్టర్ రోశయ్యగారు నాయకత్వం వహిస్తూ, ఈరాష్ట్రంలో ఇటువంటి దురదృష్టకర సంఘటనలకు పూర్తిగా అడ్డుకట్ట వేయడానికి రాష్ట్రప్రభుత్వం తీసుకోవలసిన చర్యలన్నీ తీసుకుంటోంది. మానవ సమాజం మొత్తం కూడా సిగ్గుపడే విధంగా కొన్ని మతశక్తులు, కొంతమంది మత ఛాందసవాదులు చేసే ఈ రాక్షస క్రీడను ఈరాష్ట్ర ప్రభుత్వం రోశయ్యగారి నాయకత్వంలో ఉక్కుపాదంతో అణచివేయడానికి సిద్ధంగా వుంది. ఇటువంటి రాక్షస క్రీడను నిర్వహించే మత ఛాందసవాదులను ఉక్కుపాదంతో అణచివేయడంలో సమాజంలోని వివిధ వర్గాలు, అన్ని రాజకీయపార్టీల ప్రజాప్రతినిధులు, శాసనసభ్యులతోబాటుగా, ఆయా రాజకీయ పార్టీల కు చెందిన కార్యకర్తలు, సామాన్య ప్రజానీకం అందరూ కూడా పూర్తిగా సహకరించవలసిందిగా మీద్వారా కోరుతున్నాను.

## సభా కార్యక్రమము

## 2010, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లు (కొనసాగింపు)

MR. SPEAKER: Now, we will take up discussion on Appropriation Bill. Let us begin with TDP. The time allotted for TDP is ten minutes. We have to finish it off by 2.00 p.m. After this, they(Ministers) have to go to Council also.

డాక్టర్ నాగం జనార్ధన్ రెడ్డి : మాకు పది నిముషాలు ఎలా సరిపోతుంది సార్. ప్రధాన ప్రతిపక్షానికి అంత తక్కువ సమయం కేటాయిస్తే ఎలా సార్?

MR. SPEAKER: I cannot help it out. We have second House. We have to respect the second House also.

## సభా కార్యక్రమము

## కృష్ణా జలాల పంపిణీపై ప్రభుత్వ ప్రకటన గురించి

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: అధ్యక్షా, ఈరాష్ట్రానికి ప్రధానమైన కృష్ణా జలాల కేటాయింపుల విషయంపై ట్రిబ్యునల్‌లో జరుగుతున్న వాదోపవాదాలను చూస్తున్నాం . మన రాష్ట్రానికి సంబంధించిన 811 టియంసిలకు మనం ప్రాజెక్టులు నిర్మాణం చేశాం, అదే విధంగా సర్‌ప్లస్ వాటర్‌కు సంబంధించి కూడా ప్రాజెక్టుల నిర్మాణం కొనసాగుతోంది. ఈరోజు ట్రిబ్యునల్ ముందు ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న వాదనలు రాష్ట్రానికి ఇబ్బంది కలిగేటట్లుగా, ఈరాష్ట్ర రైతాంగానికి శాశ్వత నష్టం కలిగే విధంగా వున్నాయి. మనం కడుతున్న ప్రాజెక్టులకే గాకుండా, కట్టబోయే ప్రాజెక్టులకు కూడా నీళ్లు అడిగే అవకాశం లేదు, అడగం అనే విధంగా పరిస్థితి వుంది. మన ప్రక్క రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్రాలలో గత ఐదారు సంవత్సరాలుగా అక్రమంగా నిర్మాణం చేస్తున్న ప్రాజెక్టుల మీద మన ప్రభుత్వం ఏమాత్రం నోరు మెదపకుండా ఉండడం మూలంగా కృష్ణా జలాలను

యధేచ్ఛగా, వారికి కేటాయించిన కేటాయింపులకు భిన్నంగా వందల టియంసిలను వాళ్లు నిలుపుదల చేసుకునే విధంగా అక్కడ ప్రాజెక్టుల నిర్మాణం కొనసాగుతోంది.

మ.1.00

పోయిన సమావేశాలలో కూడా గత ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ఉన్నప్పుడు మేము ఇదే విషయాన్ని ప్రస్తావించాము. ట్రిబునల్ ముందు స్పష్టంగా మన రాష్ట్ర వాదనను వినిపించకపోతే ఈ రాష్ట్రం శాశ్వతంగా ఎడారి అవుతుంది, కట్టిన ప్రాజెక్టులు మాన్యుమెంట్స్‌గా ఉంటాయి తప్ప అక్కడు మనం నీళ్లను చూసుకునే అవకాశం లేదు అని చెప్పాము. మూడు, నాలుగు సంవత్సరాలు అయినా ప్రాజెక్టులు నిండని పరిస్థితి ఉంది. విద్యుచ్ఛక్తి పడిపోయింది. కర్ణాటక, మహారాష్ట్రలు నిర్మిస్తున్న ప్రాజెక్టుల వల్ల నీళ్లన్నీ అరేబియా సముద్రంలోకి వెళ్తున్నాయి. వాటిని కృష్ణా నదికి మళ్లించి మనం వాడుకునే అవకాశం కల్పించమని గతంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి పంపించాము. అయినా, మహారాష్ట్రలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కర్ణాటకను సపోర్ట్ చేస్తుంది. ఆ రకంగా కర్ణాటక ప్రభుత్వం, విచ్చలవిడిగా, యధేచ్ఛగా కృష్ణా జలాలను వాడుకునే పరిస్థితి ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్‌కు తీరని నష్టం జరగబోతుంది. ఈ విషయాన్ని మేము పదే పదే శాసనసభలో ప్రస్తావించాము. బయట కూడా ప్రస్తావించాము. జరిగిన నష్టాన్ని గుర్తించమని చెబుతున్నాము. ఆల్మటి ఎత్తు విషయంలో, 24 మీటర్ల వరకూ గేట్లు నిర్మించుకునే అవకాశం ఉన్నా తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు లేదూ మీరు 19.5 మీటర్లకి రెస్ట్రిక్ట్ చేసుకోండి అని ముఖ్యమంత్రుల సమావేశం ద్వారా, న్యాయ సలహాతో సుప్రీంకోర్టుకు వెళ్లి దానిని 19.5 మీటర్లకు రెస్ట్రిక్ట్ చేయించాము. మహారాష్ట్ర ప్రభుత్వ వాదన చూస్తుంటే బ్రిజేష్ కమిటీ ముందు మన వాదన చూస్తుంటే ఆల్మట్టి ఎత్తును పెంచుకోడానికి అభ్యంతరం లేదు అనే వాస్తవం వస్తే, అక్కడ ఇంకా 237 టి.ఎం.సిల నీటిని నిలువ చేసే అవకాశం వారికి కలుగుతుంది.

అధ్యక్షా, పోయిన సంవత్సరం మీరు చూసారు. నాగార్జున సాగర్ కింద మనం మొదటి పంటను వేసుకోలేకపోయాము. అదే విధంగా ఈనాడు విద్యుచ్ఛక్తి పరిస్థితి ఆ విధంగానే ఉంది. జలాశయాలు బోసిపోయే పరిస్థితి వచ్చింది. ఇటువంటి అక్రమాలకు, అన్యాయాలకు పాల్పడుతున్నటువంటి కర్ణాటక ప్రభుత్వాన్ని నిరోధించలేని పరిస్థితిలో, మహరాష్ట్ర ప్రభుత్వాన్ని అడ్డుకోలేని పరిస్థితులలో మనం ఉన్నాము. సక్రమంగా కృష్ణా జలాలను వాడుకునే హక్కు మనకుంది. మూడు వందల టి.ఎం.సిల సర్‌ప్లస్ వాటర్‌ను వాడుకునే అవకాశం ఉందని గత ట్రిబునల్ చెప్పినప్పటికీ , ట్రిబునల్ వాదనను మనం రక్షించుకోలేకపోయాము. మనకున్నటువంటి హక్కును కాపాడుకోలేకపోయాము. మన రాష్ట్రాన్ని ఎడారి చేయబోతున్నాము. తాగడానికి నీళ్లు ఉండని పరస్థితిని తీసుకొస్తున్నాము. గతంలో మనం నిలుపుదల చేసినటువంటి ఆల్మట్టి ఎత్తును పెంచుకునేటువంటి దౌర్భాగ్య స్థితికి వచ్చాం. కేంద్రప్రభుత్వం ఈనాడు కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలకు వత్తాసు పలుకుతుంది. కాబట్టి ఈ రాష్ట్రప్రభుత్వం వెంటనే కృష్ణా జలాల పంపిణీ విషయంలో ఈ శాసనసభలో స్పష్టమైన ప్రకటనను చెయ్యకపోతే ప్రజలు క్షమించరని తెలియజేస్తున్నాను. మనం చరిత్రహీనులుగా మిగిలిపోయే పరిస్థితి వచ్చింది. ఈ రాష్ట్రానికి ఇంతకంటే అన్యాయం ఏ ప్రభుత్వం చేసే అవకాశం లేదు. ప్రభుత్వం నియమించిన అడ్వొకేట్ నిర్లిప్తంగా, నిర్వీర్యంగా మనకు ఉన్నటువంటి హక్కులను భంగం కలిగించే విధంగా వాదించారు. అందుకే ట్రిబునల్‌లో మనం నిర్వీర్యం అయ్యాము. మన రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంది. కాబట్టి కృష్ణా జలాల ట్రిబునల్ విషయంలో, జలాల పంపిణీ విషయంలో మనకున్నటువంటి హక్కులకు ఏ రకంగా భంగం కలుగుతుందో, కుట్రలు,

కుయుక్తుల విషయంలో ఈ ప్రభుత్వం ఏ రకంగా వైఫల్యం చెందిందో దయచేసి స్టేట్‌మెంట్‌ను ఇవ్వాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

## సభా కార్యక్రమము

## 2010, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లుపై చర్చ గురించి

MR. SPEAKER: We are on Appropriation Bill**.** అప్రాప్రియేషన్ బిల్ పైన మాట్లాడండి అంటే కృష్ణా వాటర్ పైన మాట్లాడారేంటి? యస్, బండారు సత్యానంద రావు గారూ ....

(INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO TDP)

శ్రీ బండారు సత్యానందరావు : అధ్యక్షా, సభ ఆర్డర్‌లో లేదు.

(INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO TDP)

MR. SPEAKER: We are on Appropriation Bill. We can't help it. We are on Appropriation Bill.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (మైక్ లేకుండా) : ఇది కృష్ణా వాటర్‌కి సంబంధించిన ఇష్యూ సార్.

MR. SPEAKER: We are on Appropriation Bill. We can't help it. We are on Appropriation Bill.

(INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO TDP)

Is this the way the Main Opposition behaves ? I have said very clearly – Appropriation Bill. అప్రాప్రియేషన్ బిల్ అంటే కృష్ణా వాటర్ అని అంటారేమిటి? Is this the way the Main Opposition behave? What is there in Agenda? What are we doing? Now the Appropriation Bills.

*( ఈ దశలో 'కాపాడాలి, కాపాడాలి కృష్ణా వాటర్‌ని కాపాడాలి' అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేసుకుంటూ పోడియం వద్దకు వచ్చారు )*

*You are not serious about business of the House.* *మీరు చేస్తున్నది ఏమిటి? మీరు అడుగుతున్నది ఏమిటో నాకు అర్థం కావడం లేదు. If it goes on like this, I will adjourn the House.*

(CONTINUED INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO TDP)

I can't help it. Members are not co-operating for discussion on the Appropriation Bills. If this is the way, the House can't be run. I am sorry. Please resume your seats.

You are more interested in disturbing the House. This is not the way. మీరు డిబేట్‌కి ప్రాధాన్యత ఇవ్వాలి.

(CONTINUED INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO TDP)

శ్రీ దానం నాగేందర్ : అధ్యక్షా, ఇప్పుడే తుమ్మల నాగేశ్వర రావు గారు ఆల్మట్టి విషయం గురించి ప్రస్తావించారు. నేను తమరి ద్వారా చెప్పేది ఏమిటంటే .....

MR. SPEAKER: I don't want you to go into subject.

(CONTINUED INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO TDP)

I am now closing the Appropriation Bills.

## ప్రభుత్వ బిల్లులు (కొనసాగింపు)

**i)** 2010, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లు

(ఆమోదించబడినది)

SRI GADE VENKATA REDDY (DEPUTIZING THE CHIEF MINISTER, MINISTER FOR ENDOWMENTS) : Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation Bill, 2010."

MR.SPEAKER : Motion moved. The question is ;

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation Bill, 2010"

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

SRI GADE VENKATA REDDY : (DEPUTIZING THE CHIEF MINISTER, MINISTER FOR ENDOWMENTS : Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation Bill, 2010 be taken into consideration."

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Appropriation Bill, 2010 be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

MR. SPEAKER: I shall now put the Clauses to vote.

There are no amendments to Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

The question is:

“That Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.”

(PAUSE)

The motion was adopted and Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI GADE VENKATA REDDY : (DEPUTIZING THE CHIEF MINISTER, MINISTER FOR ENDOWMENTS : Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation Bill, 2010 be passed”

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Appropriation Bill, 2010 be passed”

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

ii) 2010, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ (నెం.2) బిల్లు
(ఆమోదించబడినది)

SRI GADE VENKATA REDDY : (DEPUTIZING THE CHIEF MINISTER, MINISTER FOR ENDOWMENTS ): Sir, I beg to move:

“That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2010."

MR.SPEAKER : Motion moved. The question is ;

“That leave be granted to introduce the Andhra Pradesh Appropration(No.2) Bill, 2010”.

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

SRI GADE VENAKTA REDDY (DEPUTISING THE CHIEF MINISTER, MINISTER FOR ENDOWMENTS) : Sir I beg to move :

“That the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2010 be taken into consideration.

MR. SPEAKER: Motion moved. The question is ;

"That the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2010 be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

MR. SPEAKER: I shall now put the Clauses to vote.

There are no amendments to Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

The question is:

“That Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.”

(PAUSE)

The motion was adopted and Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI GADE VENKATA REDDY : (DEPUTIZING THE CHIEF MINISTER, MINISTER FOR ENDOWMENTS) : Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2010 be passed”

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2010 be passed”

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

MR. SPEAKER: Now, with the consent of the House, I adjourn the House sine die.

(The House then adjourned at 01.09 PM sine die)